# సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది.27-04-2023 గురువారం ఉదయం గం.10.30 ని.లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,
విజయవాడ, తేది.19-04-2023. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/1- ది.31-01-2023 మంగళవారం నాడు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను మరియు ది.09-03-2023 గురువారం నాడు జరిగిన సర్వ సభ్య ప్రత్యేక (బడ్జెట్) సమావేశపు తీర్మానమును ధృవపరచుట గురించి.

2/2- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లు మరియు కో-ఆప్షన్ మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/3- విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగములో 64 శానిటరీ డివిజన్లు మరియు 6 మలేరియా డివిజన్ల నందు పారిశుధ్య విధుల నిర్వహణ కొరకు 3274 మంది పబ్లిక్ హెల్త్ వర్కర్లను, విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని ప్రధాన రహదారులైన మహాత్మా గాంధీ రోడ్డు, ఏలూరురోడ్డు, కెనాల్ రోడ్డు మరియు జాతీయ రహదారులను 56 కిలోమీటర్ల మేర మరియు ఫ్లై-ఓవర్సును 24 X 7 వేళలు పరిశుభ్రముగా లిట్టర్ ఫ్రీ జోన్స్ క్రింద చెత్త రహితముగా ఉంచుటకుగాను 180 మంది శానిటేషను వర్కర్లను మరియు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని వి.యం.సి. హాస్పిటల్స్, స్విమ్మింగ్ పూల్స్, ఇండోర్ & అవుట్ డోర్ స్టేడియంల యందు వాచ్ మెన్ లు 24 మంది వర్కర్లను మొత్తము ఆంధ్రప్రదేశ్ కార్పోరేషన్ ఫర్ ఔట్ సోర్సింగ్ సర్వీసెస్ (APCOS) ద్వారా నియమితులైన 3478 మంది వర్కర్లు కౌన్సిలు తీర్మానము నెం.MC/2022-23/116, తేది.17-05-2022 మరియు MC/2022-23/118, తేది.17-05-2022 ప్రకారము విధులను నిర్వహించడం జరుగుచున్నది.

APCOS ద్వారా ప్రజారోగ్య విభాగము నందు నియమితులైన 3478 మంది ఔట్ సోర్సింగ్ వర్కర్లకు నెలవారీ వేతనములను నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి చెల్లించుటకు కౌన్సిల్ వారి తీర్మానముల ద్వారా అనుమతించబడిన కాలపరిమితి ది.31-03-2023తో ముగియుచున్నది.

విజయవాడ నగరపాలక సంస్థ, ప్రజారోగ్య విభాగము నందు APCOS ద్వారా నియామకము చేయబడిన 3478 (3274 + 180 + 24) మంది ఔట్ సోర్సింగ్ వర్కర్లకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి ఉత్తర్వులు G.O.Ms.No.7, తేది.17-01-2022 ప్రకారము, ఒక వర్కరుకు ఒక నెలకు రూ.15,000/-లు చొప్పున వేతనములను మరియు APCOS మరియు ప్రభుత్వము వారి నిబంధనల ప్రకారము చెల్లించబడు వేతనముపై ESI-3.25% + EPF-13% యాజమాన్యపు వాటాను విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లింపులు చేయబడుచున్నవి.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య శాఖ నందు APCOS ద్వారా నియామకము చేయబడిన 3478 మంది ఔట్ సోర్సింగ్ వర్కర్లను మరియొక సంవత్సరమునకు అనగా ది.01-04-2023 నుండి ది.31-03-2024 వరకు పారిశుధ్య విధులను నిర్వహించుటకు కొనసాగించుటకుగాను అందుకు అగు వ్యయము 2023-2024 ఆర్థిక సంవత్సరమునకు వేతనములు చెల్లింపుల క్రింద రూ.80 కోట్ల రూపాయలు బడ్జెట్ ప్రొవిజన్ గా చూపబడినదని తెలుపుచూ సదరు వేతనములను విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకు అనుమతి కోరుచూ, కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.
(Rc.F15-101773/2023, E.No.30681)

4/4- విజయవాడ నగరపాలక సంస్థలో 19వ డివిజను యందు APCOS వర్కరుగా పనిచేయుచున్న శ్రీ బంగారు గణేష్, అప్కాస్ నెం.105425254, ది.11-01-2023 ఉదయం డివిజనులో పనిచేయుచున్న సందర్భములో వెనుక నుండి ఏపి 39 టి 9487 గల ఆటో ఢీ కొట్టడంతో ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడగా సత్వరమే గవర్నమెంటు జనరల్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ది.16-01-2023న చనిపోవడం జరిగినది.

ది.03-03-2023న శ్రీమతి యం.నీలమ్మ, W/o.బి.గణేష్ తమ అర్జీ నందు తన భర్త విజయవాడ నగరపాలక సంస్థలో అప్కాస్ వర్కరుగా పనిచేయుచూ ప్రమాదానికి గురై ది.16-01-2023న చికిత్స పొందుతూ మరణించినారనియూ, కావున ప్రభుత్వం వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.25, తేది.18-02-2019 ప్రకారం ఎక్స్ గ్రేషియా చెల్లించవలసినదిగా కోరియున్నారు.

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, 19వ డివిజనులో అప్కాస్ వర్కరుగా పనిచేయుచున్న శ్రీ బి.గణేష్ ది.11-01-2023న ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ 16-01-2023న చనిపోవటం జరిగినది. శ్రీమతి యం.నీలమ్మ గారు వారి భర్త. శ్రీ బి.గణేష్ గారి మరణ ధృవీకరణ పత్రము, విజయవాడ (సెంట్రల్) తహశీల్దార్ గారిచే జారీ చేయబడిన కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రము, డిపార్టుమెంటు అఫ్ ఫోరెన్సిక్ మెడిసిన్, సిద్ధార్థ మెడికల్ కాలేజీ / గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారిచే జారీ చేయబడిన పోస్టు మార్టం రిపోర్టు మరియు కృష్ణలంక, పోలీస్ స్టేషన్ వారిచే ఇవ్వబడిన ఎఫ్.ఐ.ఆర్.కాపీలను జతపరిచినారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.25, తేది.18-02-2019 ప్రకారం ప్రమాదానికి గురై చనిపోయిన అప్కాస్ వర్కరుకు ఎక్స్ గ్రేషియా క్రింద రూ.5,00,000/- (అక్షరాల ఇదు లక్షలు రూపాయలు) మాత్రమే చెల్లించవచ్చునని ఉత్తర్వులు ఇచ్చినారు. సదరు ఉత్తర్వుల ప్రకారం శ్రీమతి యం.నీలమ్మ, W/o.బి.గణేష్ గారికి ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం రూ.5,00,000/- (అక్షరాల ఇదు లక్షలు రూపాయలు) మాత్రమే ఎక్స్ గ్రేషియా చెల్లించుటకు తగు నిర్ణయం చేయవలసినదిగా కౌన్సిలు వారిని కోరుచూ సమర్పించిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి. ఎఫ్ 15-104000/2023)

5/5- విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యానవన శాఖ విభాగంలో సెంట్రల్ డివైడర్, గ్రీన్ బెల్టులు మరియు పచ్చదనం నిర్వహణ కొరకు APCOS అవుట్ సోర్సింగ్ వర్కర్లు 239 మందిని కౌన్సిలు తీర్మానము నెం.MC/2022-2023/119, తేది.17-05-2022 ప్రకారము విధులు నిర్వహించడం జరుగుచున్నది.

ప్రస్తుతము విజయవాడ నగర పాలక సంస్థ యందు అవుట్ సోర్సింగ్ వర్కర్లు APCOS ద్వారా 239 మంది విధులు నిర్వహించుచున్నారు. సదరు అవుట్ సోర్సింగ్ వర్కర్లు విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో ఉద్యానవన శాఖలో పనులు (సదరు వర్కర్స్ వివిధ పార్కుల నందు పాదులు చేయుట, కలుపు మొక్కలు పీకుట, 103 కంప్లైంట్ల ను పూర్తి చేయుట, అవసరమైన చోట్ల చెట్ల కొమ్మలు తొలగించుట, క్రొత్త పార్కులను అభివృద్ధి చేయుట, తోట పనులు, నర్సరీలలో మొక్కలు పెంచుట, ఊడ్చుట, చెత్త ఎత్తుట మొదలగు పనులు చేయుదురు) చేయుటకు గాను 239 అవుట్ సోర్సింగ్ వర్కర్లను ఆంధ్రప్రదేశ్ కార్పోరేషన్ ఫర్ అవుట్ సోర్స్డ్ సర్వీసెస్ (APCOS) నందు పొందుపరచి వారి నియమ నిబంధనలకు లోబడి ఉద్యానవన శాఖ నందలి పనులను నిర్వహించడం జరుగుచున్నది.

విజయవాడ నగర పాలక సంస్థ, ఉద్యానవన శాఖ నందు APCOS ద్వారా నియామకము చేయబడిన 239 మంది అవుట్ సోర్సింగ్ వర్కర్లకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి ఉత్తర్వులు G.O.Ms.No.7, తేది.17-01-2022 ప్రకారము, ఒక వర్కరుకు ఒక నెలకు రూ.15,000/-లు చొప్పున వేతనములను మరియు APCOS మరియు ప్రభుత్వము వారి నిబంధనల ప్రకారము చెల్లించబడు వేతనముపై ESI-3.25% + EPF-13% యాజమాన్యపు వాటాను విజయవాడ నగర పాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లింపులు చేయబడుచున్నవి.

కావున, విజయవాడ నగర పాలక సంస్థ నందు APCOS ద్వారా నియామకము చేయబడిన 239 మంది అవుట్ సోర్సింగ్ వర్కర్లను మరియొక సంవత్సరమునకు అనగా ది.01-04-2023 నుండి ది.31-03-2024 వరకు ఉద్యానవన శాఖ నందు విధులను నిర్వహించుటకు కొనసాగించుటకుగాను అందుకు అగు వ్యయము 2023-2024 ఆర్ధిక సంవత్సరమునకు వేతనములు చెల్లింపుల క్రింద రూ.5.10 కోట్ల రూపాయలు బడ్జెట్ ప్రొవిజన్ గా చూపబడినదని తెలుపుచూ విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్సు నుండి చెల్లించుటకు అనుమతి కోరుచూ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.H1 – **127725/2015**)

6/6- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.34, ది.16-03-2023 మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ (C2) డిపార్టుమెంటు నందు ఖాళీ స్థలముల పన్ను మరియు ఆస్తి పన్ను పై 2022-23 వరకు ఉన్న బకాయిలను ఏక మొత్తములో ది.31-03-2023 లోపు చెల్లించిన వారికి వడ్డీని పూర్తిగా మాఫీ చేయుచు ఉత్తర్వులు జారీ చేసి యున్నారు.

సదరు జి.ఓ. ప్రకారం విజయవాడ నగరపాలక సంస్థ ఖాళీ స్థలములు మరియు ఆస్తి పన్ను బకాయిలు ఏకమొత్తముగా 31-03-2023 లోపు చెల్లించిన వారికి వడ్డీని మాఫీ చేసి అసలు పన్ను మాత్రమే వసూలు చేయటము జరిగినది.

కావున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు జారీ చేసిన జి.ఓ.యం.యస్. నెం.34 అమలు పరుచుటకు గాను గౌరవనీయులైన మేయర్ గారి ముందస్తు ఆమోదముతో అమలు పరచుచూ తీసుకొన్న ఆఫీసు చర్యలను కౌన్సిల్ వారు ratify చేయుటకు గాను మరియు జి.ఓ.యం.యస్.నెం.34 ను కౌన్సిల్ నందు రికార్డు చేయుటకు గాను కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.

(Rc.D.C.(R)-227/2023)

7/7- విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 పరిధిలో ఉన్న కృష్ణలంక 21 డివిజన్ నందు రణదేవనగర్ కరకట్ట కింద ఉన్నటువంటి అంగన్వాడీ భవనం ప్రక్కనే శిథిలావస్థకు చేరిన ఉపయోగంలో లేని పురాతన షెడ్డు నందు రాత్రి వేళల్లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయి అని స్థానిక ప్రజలు మరియు డివిజన్ కార్పోరేటర్ గారు ది.13/02/2023న విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ గౌరవ మేయర్ గారిని శంకుస్థాపనకు విచ్చేసిన సందర్భములో షెడ్డును తొలగించాలని కోరటమైనది. ఆ సమయంలో విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ గారు ఇంజినీరింగ్ అధికారులకు షెడ్డును తొలగించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించియున్నారు.

కావున పైన తెలుపబడిన పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా కౌన్సిల్ వారి అనుమతికి లోబడి ది.03.03.2023న గౌ.మేయరు గారు ముందస్తుగా అనుమతి ఇవ్వడమైనది. కావున, సదరు చర్యను ర్యాటిఫై కొరకు వ్రాసిన ప్రియాంబులును కౌన్సిల్ వారి ఆమోదము కోసం ముందుంచటమైనది.
(Rc.EE3/103219/2023)

8/8- విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యములో ఉన్న డా.కె.యల్. రావు హెడ్ వాటర్ వర్క్స్ నందు గల 5 యం.జి.డి, 5 యం.జి.డి (New), 8 యం.జి.డి, 11 యం.జి.డి మరియు 16 యం.జి.డి ప్లాంట్స్, 10 యం.జి.డి ప్లాంట్ రామలింగేశ్వర నగర్ మరియు 46 యం.యల్.డి ప్లాంట్ గంగిరెద్దుల దిబ్బ గుణదలలో గల వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్స్ మరియు సింగ్ నగర్, రామలింగేశ్వర నగర్, ఆటోనగర్ మరియు జక్కంపూడి లలో గల 7 సివేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్స్ (130 యం.యల్.డి) నిర్వహణకు లిక్విడ్ క్లోరిన్ గ్యాస్ ప్రతి నిత్యము అవసరమైయున్నది. ఒక సంవత్సర కాల నిర్వహణకు సుమారు 425 మెట్రిక్ టన్నుల లిక్విడ్ క్లోరిన్ గ్యాస్ అవసరమైయున్నది.

సదరు ఒక సంవత్సర కాలమునకు (మే 2023 నుండి ఏప్రిల్ 2024) లిక్విడ్ క్లోరిన్ గ్యాస్ సరఫరా మరియు చిన్న క్లోరిన్ సిలిండర్లు నిర్వహణ చార్జీల నిమిత్తము తయారు చేసిన అంచనా మొత్తము రూ.83,44,000/- లు అవసరమైయున్నది.

కావున నగరపాలక సంస్థ నందు గల హెడ్ వాటర్ వర్క్స్ నకు ఒక సంవత్సర కాలమునకు అవసరమైయున్న 425 మెట్రిక్ టన్నుల లిక్విడ్ క్లోరిన్ గ్యాస్ మరియు చిన్న క్లోరిన్ సిలిండర్లు నిర్వహణ చార్జీల నిమిత్తము తయారు చేసిన అంచనా మొత్తము రూ.83,44,000/- లకు పరిపాలన మంజూరు చేయుటకు మరియు ఈ పని ఖర్చు 2023-24 జనరల్ బడ్జెట్ నందు చేపట్టుటకు కౌన్సిల్ వారిని కోరుతూ వ్రాయబడిన ఆఫీస్ సూచన చదవడమైనది. మరియు కౌన్సిల్ వారి ఆమోదమునకు లోబడి ముందుగా మేయరు గారి అనుమతితో మంజూరు చేసిన చర్య ర్యాటిఫై చేయవలసినదిగా కోరడమైనది.
(ఆర్.సి.ఇ6-103975/2023)

9/9- సి.డి.యం.ఎ వారి ఉత్తర్వుల నెం.5946/2016/B4-B407, Dt.23-01-2020 ద్వారా విజయవాడ నగరపాలక సంస్థకు పౌర సౌకర్యాల మెరుగుదల కొరకు 14వ ఆర్థిక ప్రణాళిక సంఘం APP గ్రాంట్ 2019-20 ద్వారా 32,34,35,37 డివిజన్ లు చిట్టినగర్ జంక్షన్ నుండి గణపతి రావు రోడ్డు జంక్షన్ (నెహ్రు విగ్రహం) మరియు ఫుట్ పాత్ వేయుటకు రూ.350.00 లక్షలతో 14వ ఆర్థిక నిధులతో మంజూరు అయినది. ఈ యొక్క పనిని M/s. VSS Constructions వారు e-procurement ద్వారా @4.99% Excess వర్క్ ను పొంది 60% పనిని పూర్తి చేసి యున్నారు. మిగిలిన పనిని పూర్తి చేయుట గాను డిపార్టుమెంటు వారు పలు మారులు నోటీసు ఇచ్చియున్నారు. ప్రభుత్వం వారి

గైడ్ లైన్సు ప్రకారము 14వ ఆర్ధిక ప్రణాళిక నిధులు తేది.15-02-2023 CFMS లో అప్ లోడ్ చేయవలసి యున్నది. సదరు కాంట్రాక్టర్ అగ్రిమెంట్ పీరియడ్ లోపు పనిని పూర్తి చేయుటకు గాను డిపార్టుమెంటు వారు నోటీసులు జారీ చేసినను సదరు కాంట్రాక్టర్ పూర్తి చేయుటకు ఆలస్యము అయినందున ఉన్నత అధికారుల ఆదేశం మేరకు కే.టి రోడ్డు తూర్పు వైపున 49వ డివిజన్ పెట్రోల్ బంక్ నుండి వాగు సెంటర్ వరకు సి.సి రోడ్డు వేయుటకు (Balance Work) అంచనాలు తయారు చేయగా రూ.75 లక్షలు వచ్చి యున్నది.

| వ. సంఖ్య | డివిజన్ నెం. | ప్రతిపాదన చేసిన పని పేరు | అంచనా మొత్తము రూ. లక్షలు |
|---|---|---|---|
| 1 | 49 | కే.టి రోడ్డు తూర్పు వైపున 49వ డివిజన్ పెట్రోల్ బంక్ నుండి వాగు సెంటర్ వరకు సి.సి రోడ్డు వేయుటకు. (Balance Work)<br>పొడవు – 230 మీటర్లు<br>వెడల్పు – 7 మీటర్లు | 75.00 |

కావున పట్టికలో తెలిపిన పనికి అంచనాలు మొత్తము రూ.75.00 లక్షలు SSR-2022-23 ప్రకారము నగరపాలక సంస్థ సాధారణ నిధులు బడ్జెట్ నందు ఖర్చు చేయుటకు అనుమతి కోరుతు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ముందుంచటమైనది మరియు సదరు పని అత్యవసరముగా పూర్తి చేయవలసి యున్నందున కౌన్సిల్ వారి ఆమోదమునకు ముందుగా మంజూరు చేసిన చర్యని ర్యాటిఫై (Ratify) చేయవలసిందిగా కోరడమైనది.

(Rc.E6.104076/2023)

10/10- హైదరాబాదు మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-98 ననుసరించి, విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ తీర్మానము నెం.808, తేది:19.2.2022 ద్వారా ఈ క్రింద పేర్కొనిన 11 ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయడమైనది:

1) ఆర్ధిక, ఆడిట్ ప్రత్యేక కమిటీ
2) నగర సమగ్రాభివృద్ధి ప్రత్యేక కమిటీ
3) మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ
4) విద్య, సాంస్కృతిక వ్యవహారాల ప్రత్యేక కమిటీ
5) పారిశుధ్యం, ఆరోగ్య ప్రత్యేక కమిటీ
6) క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ
7) మురికివాడల అభివృద్ధి ప్రత్యేక కమిటీ
8) మహిళాభ్యుదయ ప్రత్యేక కమిటీ
9) రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవన నిర్మాణముల ప్రత్యేక కమిటీ
10) లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ
11) ప్రజా ఫిర్యాదుల ప్రత్యేక కమిటీ

HMC చట్టములో నిర్దేశించిన సెక్షన్-98 లోని సబ్ సెక్షన్ (4) ప్రకారము పై ప్రత్యేక కమిటీలను అందులోని సభ్యులను తేది:05.03.2022న ఒకరిని ఛైర్మన్ గాను, మరియొకరిని డిప్యూటీ ఛైర్మన్ గాను ఎన్నుకొనుట జరిగినది. దరిమిలా అప్పటి నుండి ప్రత్యేక కమిటీలు

కొనసాగుచున్నవి. ప్రత్యేక కమిటీల యొక్క కాలపరిమితి ఒక సంవత్సర కాలము మాత్రమే నిర్దేశించబడినది. కనుక, క్రొత్తగా మరలా స్పెషల్ కమిటీలు ఏర్పాటు చేయవలసియున్నది. ప్రస్తుత 11 ప్రత్యేక కమిటీల కాల పరిమితి ది.04.03.2023తో ముగిసినది. కావున పైన తెలిపిన ప్రత్యేక కమిటీలను పునరుద్దరించు విషయముపై తగు నిర్ణయము తీసుకొనవలసినదిగా కోరుతూ వచ్చిన ఆఫీసు వారి ప్రియాంబుల్ చదవడమైనది.
(Rc.M1-101810/2022)

11/11- విజయవాడ నగరపాలక సంస్థ పశ్చిమ నియోజకవర్గం కంసాలి పేట, నైజాం గేట్, పాత RR పేట నుండి ప్రవహించు అవుట్ ఫాల్ డ్రైన్లు మధ్య నియోజకవర్గం జీరో బల్బు నుండి న్యూ రాజరాజేశ్వరీ పేట రైల్వే ట్రాకుకు సమాంతరముగా కచ్చా డ్రైన్ ద్వారా ప్రవహించి బుడమేరు ప్రవహమునకు కలియును. దక్షిణ మధ్య రైల్వే శాఖ వారు నూతనముగా 3వ ట్రాకు నిర్మాణము జరుపుచున్నందున ప్రస్తుతం ఉన్న కచ్చా డ్రైన్ కు పలు ప్రాంతములలో అంతరాయము ఏర్పడి, కంసాలి పేట, పాత రాజరాజేశ్వరీ పేట, మరియు న్యూ రాజరాజేశ్వరీ పేట ప్రాంతములు ముంపునకు గురి అగుచున్నవి.

సదరు ప్రాంతమును గౌరవ శాసన సభ్యులు, గౌరవ మేయరు గారు, జిల్లా కలెక్టర్ గారు మరియు నగరపాలక సంస్థ కమీషనర్ గారు పరిశీలించి నూతన డ్రైన్ నిర్మాణమునకు ప్రతిపాదనలు తయారు చేయవలసినదిగా ఆదేశించియున్నారు.

ప్రస్తుతం ఉన్న కచ్చా డ్రైన్ ను అలైన్మెంటు జరిపి రైల్వే శాఖ వారు నిర్మించుచున్న రిటైనింగ్ వాల్ కు సమాంతరముగా నూతన RCC డ్రైన్ నిర్మాణము చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా SOR 2022-23 రూ.198.50 లక్షలకు అంచనా ఖర్చు రూపొందించబడినది.

| *S.No.* | *NAME OF WORK* | *Est.Amount (Rs. in Lakhs)* |
|---|---|---|
| 1 | Construction of RCC Storm Water Drain along Railway Track from Zero Bulb Railway track to Budameru Railway Bridge at New RR peta, 57th Division. | 198.50 |

పైన తెలుపబడిన పనిని చేపట్టుటకు అంచనా ఖర్చు రూ.198.50 లక్షలు వి.యం.సి సాధారణ నిధుల నుండి మంజూరు చేయవలసినదిగా కౌన్సిల్ వారి అనుమతి కోరడమైనది.
(Rc.No.E11-106389/2023)

12/12- విజయవాడ నగర పరిధి విద్యాధరపురం లేబర్ కాలనీలోని సర్వే నెం.28 లోని ప్రభుత్వ భూమిని య.10.80 సెంట్లు ప్రతిపాదిత మినీ స్టేడియం నిర్మాణానికి కార్మిక ఉపాధి, శిక్షణా కర్మాగారాల (LAB-II) శాఖ నుండి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్మెంట్ డిపార్టుమెంటుకు ది.22-2-2013 నాటి G.O.Ms.No.114, రెవెన్యూ (అసైన్మెంట్-II విభాగం) ప్రకారం, బదిలీ చేయవలసినదిగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసియున్నది. తదనంతరం, అప్పటి కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్, కృష్ణా జిల్లా వారి లేఖ ననుసరించి సదరు స్థలమును గౌరవ కౌన్సిల్ వారి తీర్మానం

నెంబరు: C.R.No.1/199, తేది.23-8-2013 ద్వారా ఆమోదించి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, కృష్ణాకు ది:15-9-2013న అప్పగించడం జరిగినది.

ఈ సందర్భంలో, విజయవాడ నగరపాలక సంస్థ పరిధి లోని విద్యాధరపురం ఇండోర్ & అవుట్‌డోర్ స్టేడియం అభివృద్ధి పనులను రూ.8 కోట్లతో చేపట్టడానికి పరిపాలన అనుమతులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, MA&UD డిపార్టుమెంటు రూ.100.00 కోట్ల గ్రాంట్ కింద మంజూరు చేయటం జరిగినది. దరిమిలా రూ.14 కోట్ల అంచనా వ్యయముతో ఈ నిర్మాణానికి అంచనాను సిద్ధం చేయుట జరిగినది. అందుపై గౌరవ విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ వారు విద్యాధరపురం ఇండోర్ స్టేడియం, కాంపౌండ్ వాల్ మరియు వర్క్స్ డివిజన్‌లోని సంపు నిర్మాణ పనులను చేపట్టవలననియు మరియు ప్రభుత్వ మంజూరు రూ.8 కోట్లకు మించి ఉన్న రూ.6 కోట్ల అదనపు మొత్తాన్ని విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి ఖర్చు చేయుటకు కౌన్సిల్ తీర్మానము నెం. Mc/2021-2022/465, dated 30-9-2021 నందు తీర్మానించి యున్నారు.

తదుపరి జిల్లా స్పోర్ట్స్ అథారిటీ, ఎన్టీఆర్ జిల్లా వారు పై పేర్కొన్న స్థలంలో మినీ స్టేడియం పనులను ఇంతవరకు ప్రారంభించియుండనందున విజయవాడ నగరపాలక సంస్థ ద్వారా మినీ స్టేడియం నిర్మాణం చేపట్టుటకు ఆ స్థలమును విజయవాడ నగరపాలక సంస్థకు అప్పగించుటకు గౌరవ కౌన్సిల్ వారి ముందస్తు అనుమతికి లోబడి NTR జిల్లా కలెక్టరు వారిని కోరుటకు గాను ది.12-04-2023న గౌరవ మేయర్ గారి ముందస్తు అనుమతి తీసుకొనటమైనది మరియు సదరు తీర్మానము నకలును NTR జిల్లా కలెక్టరు & మేజిస్ట్రేట్ వారికి పంపటమైనది.

కావున, ది.12-04-2023న గౌరవ మేయర్ గారి ముందస్తు అనుమతికి లోబడి పైన తెలిపిన విధముగా ఆఫీస్ వారిచే తీసుకొనబడిన చర్యను ర్యాటిఫై చేయుటకు గాను గౌరవ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీస్ సూచన చదవటమైనది.

(ఆర్.సి.జి1-12026/1991)

13/13- విజయవాడ నగర పరిధిలో గల రీజనల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ, A.P. పోలీస్ విభాగం, విజయవాడ వారి ది.01-03-2023న గల లేఖ ద్వారా NTR జిల్లా కలెక్టర్ & మేజిస్ట్రేట్ విజయవాడ కార్యాలయానికి ఎదురుగా మరియు సబ్-కలెక్టర్ పెట్రోల్ బంక్ పక్కన, బందర్ రోడ్డు (M.G. రోడ్), విజయవాడలో NTS నెం.352/C2లోని 255.88 చ.గజముల విస్తీర్ణం గల ఖాళీ స్థలము విజయవాడ మండలానికి చెందిన విజయవాడ టౌన్ పోర్షన్ గా గల రెవెన్యూ వార్డు నెంబరు:10, బ్లాకు నెంబరు:10, NTS నెం.330/3, 331/2 & 332/2 లలోని ప్రస్తుతం ఉన్నరీజనల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీకి ల్యాబ్ పొడిగింపు ప్రయోజనం కోసం బదిలీ చేయవలసినదిగా కోరుతూ మరియు కృష్ణా జిల్లా కలెక్టర్ & మేజిస్ట్రేట్ గారి లేఖ ద్వారా ప్రిన్సిపల్ సెక్రటరీ, రెవెన్యూ (అసైన్‌మెంట్ III), డిపార్ట్మెంట్, A.P. సెక్రటేరియట్, హైదరాబాద్ వారికి బదిలీ ప్రతిపాదనల ఖరారు పెండింగ్‌లో ఉన్న షెడ్యూల్డ్ భూమిని రీజనల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీకి అప్పగించడాన్ని ర్యాటిఫై చేయవలెనని కోరియున్నారనియు షెడ్యూల్ స్థలము బదలాయింపునకు సంబంధించి కమిషనర్, విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ నుండి తీర్మానం వచ్చిన వెంటనే ప్రతిపాదనలు సమర్పించబడుతుందని తెలియజేసియున్నారు. కావున NTS నెం.352/C2 లోని 255.88 చ.గజముల విస్తీర్ణం గల స్థలము రెవెన్యూ వార్డు నెంబరు:10, బ్లాకు నెంబరు:10, NTS నెం.330/3, 331/2 & 332/2 భూమి బదలాయింపు పై విజయవాడ నగరపాలక సంస్థ వారు కౌన్సిల్ తీర్మానాన్ని సమర్పించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరియున్నారు.

సదరు ప్రతిపాదిత స్థలముపై టౌన్ సర్వేయరు గారు, 1964 సంవత్సరం సర్వే రికార్డుల ప్రకారం సదరు ప్రతిపాదిత భూమి పాత NTS నెం.352/C2, రెవెన్యూ వార్డు నెంబరు:10, బ్లాకు నెంబరు:10, NTS నెం.330/3 (1305 చ.అడుగులు), 331/2 (729 చ.అడుగులు) & 332/2 (269 చ.అడుగులు) వెరశి 255.88 చ.గజముల విస్తీర్ణం గల భూమి పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు వారిదిగా కలదని మరియు సదరు స్థలము రీజనల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ వారు భవన నిర్మాణం చేసుకొని వాడుకొనుచున్నారని తెలియజేసియున్నారు.

పై రిపోర్టు ప్రకారం రెవెన్యూ వార్డు నెంబరు:10, బ్లాకు నెంబరు:10, NTS నెం.330/3, 331/2 & 332/2 నందు గల 255.88 చ.గజముల విస్తీర్ణం పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు వారి స్థలమును రీజనల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ, A.P. పోలీస్ విభాగం, విజయవాడ వారికి బదలాయించుటకు గాను నిరభ్యంతరం తెలుపుటకు గౌరవ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి1-103949/2023)

14/14- N.T.R. జిల్లా కలెక్టర్ & జిల్లా మెజిస్ట్రేట్ వారు వారి లేఖ నెంబర్ Rc.L1-1055/2022, తేది.06-12-2022 నందు N.T.R. జిల్లా YSR కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు విజయవాడ నగరము విద్యాధరపురం లేబర్ కాలనీ లో సర్వే నెం.28/3 నందు 3,041.27 చ. మీటర్ల స్థలమును వారి లేఖ నందు కోరిన విధముగా పార్టీ కార్యాలయ నిర్మాణము కొరకు లీజు ప్రాతిపదికన కేటాయించమని N.T.R. జిల్లా కలెక్టర్ & జిల్లా మెజిస్ట్రేట్ వారు కోరియున్నారు. సదరు ప్రతిపాదనలు లీజు ప్రాతిపదికన కేటాయించుటకు విజయవాడ నగరపాలక సంస్థకు ఎటువంటి అభ్యంతరము లేదను విషయములో ది.08-12-2022న గౌరవ మేయరు గారి ముందస్తు అనుమతి తీసుకొనటమైనది. మరియు సదరు విషయమును జిల్లా కలెక్టర్ & జిల్లా మెజిస్ట్రేట్, N.T.R. జిల్లా వారికి లేఖ ద్వారా తెలియజేయటమైనది. అందుపై ది.03-01-2023న ఉత్తర్వుల నెంబరు ఆర్.సి.ఎల్1-1055/2022 ద్వారా వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నిర్మాణము కొరకు ఎకర స్థలము రూ.1,000/- చొప్పున 33 సంవత్సరముల లీజు కాల పరిమితితో స్థలమును కేటాయించుచూ జిల్లా కలెక్టర్ & జిల్లా మెజిస్ట్రేట్, N.T.R. జిల్లా వారు ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

తదుపరి సబ్ కలెక్టర్ & సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్, విజయవాడ వారు వారి లేఖ నెంబర్ Rc.Lr.A10/49(West)/2022, తేది.07-03-2023 నందు N.T.R. జిల్లా కలెక్టర్ & జిల్లా మెజిస్ట్రేట్ వారు తమ లేఖ నందు N.T.R. జిల్లా YSR కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు విజయవాడ పశ్చిమ మండలం లోని విద్యాధరపురం లేబర్ కాలనీ లో సర్వే నెం.27/2 (NTS No.1) నందు ఎకర 1.10 సెంట్లు స్థలమును YSR కాంగ్రెస్ పార్టీ కార్యాలయ నిర్మాణము కొరకు లీజు ప్రాతిపదికన కేటాయించమనియు మరియు G.O.Ms.No:761, Revenue (Lands-I) Department, Dt.20-12-2022 ద్వారా కేటాయించిన ఉత్తర్వులను రద్దు పరచమని కోరియున్నారనియు మరియు N.T.R. జిల్లా కలెక్టర్ & మెజిస్ట్రేట్ వారు సబ్ కలెక్టర్, విజయవాడ మరియు తహసిల్దార్, పశ్చిమ విజయవాడ వారికి సమగ్ర నివేదిక సమర్పించవలసినదిగా కోరియున్నారనియు మరియు విజయవాడ నగరపాలక సంస్థ వారి నుండి సర్వే నెం.27/2 నందు YSR కాంగ్రెస్ పార్టీ కార్యాలయ నిర్మాణము కొరకు NOC ఇవ్వవలసినదిగా కోరియున్నారు.

అందుపై టౌన్ సర్వేయర్ గారు తమ రిమార్కుల నందు సదరు స్థలమును సర్వే చేయడమైనదనియు, సదరు ప్రతిపాదిత స్థలము లేబర్ డిపార్టుమెంటు వారికి చెందినదనియు మరియు సర్వే నెంబరు:27/2 నందు YSR కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరిన స్థలము మూడు

సర్వే నెంబర్లులో అనగా సర్వే నెం:.23/2 (Ac.0.04 cents), సర్వే నెం.27/1 (Ac.0.07 cents) & సర్వే నెం.27/3 (Ac.0.99 cents) గా మొత్తము స్థల విస్తీర్ణము ఎకర 1.10 సెంట్లు మరియు దక్షిణం దిక్కున APSRTC వారి యొక్క 50 అడుగుల అంతర్గత రోడ్డు మాత్రమే వినియోగించుకొనుటకు అవకాశము కలదనియు మిగిలిన మూడు దిక్కుల వైపు లేబర్ కాలని స్థలము కలదనియు, సదరు ప్రతిపాదిత స్థలమునకు వేరే ఇతర మార్గములు లేనందున APSRTC వారి రోడ్డు వినియోగము కొరకు ముందస్తు అనుమతి తీసుకొనవలసి వున్నది. మరియు ప్రతిపాదిత స్థలము గతములో Lr.No.Rc.B/426/2013, dated 08-06-2013 ద్వారా ఎకర 10.8 సెంట్లు స్థలము మినీ స్టేడియం కొరకు విజయవాడ నగరపాలక సంస్థ వారికి కేటాయించిన స్థలము లోనిది కాదని తెలియచేసినారు.

అందుపై సంబంధిత టౌన్ ప్లానింగ్ టెక్నికల్ సిబ్బంది యొక్క రిమార్కుల ప్రకారము ప్రతిపాదిత స్థలము ఖాళీ స్థలము అయి వున్నదనియు, సదరు స్థలమునకు దక్షిణం వైపున గల APSRTC వారి యొక్క 50 అడుగుల అంతర్గత రోడ్డు మాత్రమే కలదనియు మరియు ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.ఎం.ఎస్.నెం:674 ఎం.ఏ & యు.డి., తేది:29-12-2006 ద్వారా అనుమతి పొందిన మాస్టర్ ప్లాను నందు ప్రతిపాదిత స్థలము పబ్లిక్ మరియు సెమి పబ్లిక్ వినియోగము అయి వున్నదని తెలియజేసియున్నారు.

పై పేర్కొన్న టౌన్ సర్వేయర్ గారి రిమార్కులు మరియు సంబంధిత టెక్నికల్ సిబ్బంది రిపోర్టు ప్రకారం, విద్యాధర పురం లేబర్ కాలనీ లో సర్వే నెం:23/2 (Ac.0.04 cents), సర్వే నెం.27/1 (Ac.0.07 cents) & సర్వే నెం.27/3 (Ac.0.99 cents) గా మొత్తము స్థల విస్తీర్ణము ఎకర 1.10 సెంట్లు లేబర్ డిపార్టుమెంటు వారి స్థలమును మరియు APSRTC వారి యొక్క 50 అడుగుల అంతర్గత రోడ్డు ద్వారా YSR కాంగ్రెస్ పార్టీ కార్యాలయమునకు రాక పోకలు సాగించుటకు APSRTC వారి అనుమతితో YSR కాంగ్రెస్ పార్టీ కార్యాలయము నిర్మాణము కొరకు ప్రతిపాదిత స్థలము కేటాయించు విషయములో విజయవాడ నగరపాలక సంస్థకు ఎటువంటి అభ్యంతరము లేదని తెలియజేయు విషయములో గౌరవ కౌన్సిల్ వారి ముందస్తు అనుమతికి లోబడి, ది.10-03-2023న గౌరవ మేయరు గారి ముందస్తు అనుమతి తీసుకొనబడటమైనది మరియు సదరు తీర్మానము నకలును సబ్ కలెక్టర్ మరియు సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్, విజయవాడ వారికి పంపడమైనది.

కావున, ది.10-03-2023 న గౌరవ మేయర్ గారి ముందస్తు అనుమతికి లోబడి పైన తెలిపిన విధముగా ఆఫీస్ వారిచే తీసుకొనబడిన చర్యను ర్యాటిఫై చేయుటకు గాను కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.G1-12026/1991)

15/15- విజయవాడ కృష్ణా పుష్కరములు-2016 సందర్భములో విజయవాడ నగర సుందరీకరణ అభివృద్ధిలో భాగంగా విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ యొక్క మంజూరైన మాస్టర్ ప్లాన్ అమలు చేయడానికి మరియు ట్రాఫిక్ రద్దీ గల రోడ్లలో ప్రమాదాలు నివారించడానికి రామవరప్పాడు నుండి పంటకాలువ రోడ్డు వరకు 80 అడుగుల వెడల్పు ఉన్న హెచ్.టి. లైన్ రోడ్డును 100 అడుగుల వెడల్పుకు విస్తరించాలని విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ ప్రతిపాదించినది. సదరు రోడ్డు విస్తరణ ప్రక్రియలో భాగంగా జరిపిన సర్వే నందు 269 చదరపు గజాల విస్తీర్ణంలో “మస్జిద్-ఇ-కౌసర్” పేరు గల మసీదును గుర్తించుట జరిగినది. సదరు మసీదు నందు చుట్టుపక్కల ఉన్న 10 కాలనీలకు చెందిన ముస్లింలు ఈ మసీదులో ప్రార్థనలు నిర్వహించెదరు మరియు రంజాన్ మరియు బక్రీదు మొదలైన పండుగలను కూడా నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం మసీదుగా గల భవనములు మొత్తం రోడ్డు విస్తరణలో

కోల్పోవుచున్నాయి. సదరు మసీదు వారు రోడ్డు విస్తరణలో వారు కోల్పోవు స్థలమునకు ప్రత్యామ్నాయ స్థలాన్ని అందించాలని "మస్జిద్-ఇ-కౌసర్" అధ్యక్షుడు అభ్యర్థించారు.

సదరు మసీదు వారి ప్రతిపాదనపై శ్రీ S.B. అంజాత్ బాషా గారు, గౌరవనీయులైన ఉప ముఖ్య మంత్రి మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు వారి లేఖ తేది.17-06-2019 నందు మసీదు వారి ప్రతిపాదనను పరిశీలించి, కొత్త మసీదును నిర్మించడానికి తగినంత స్థలాన్ని కోల్పోవు స్థలమునకు ప్రత్యామ్నాయంగా స్థలమును కేటాయించవలసినదిగా తెలియజేసియున్నారు.

యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీకి విజయవాడ తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శ్రీ దేవినేని అవినాష్ గారు మరియు గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి & మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ S.B. అంజాత్ బాషా గారు మసీదునకు ప్రత్యామ్నాయ స్థలం కేటాయింపుపై ప్రాతినిధ్యం వహించారు, గుణదల సర్వే నెం:467లో మిగిలిఉన్న స్థలాన్ని కేటాయించాలని కోరియున్నారు.

సదరు స్థలమును పరిశీలించగా ఈ స్థలం ఐలా డిపార్టుమెంటు వారు విజయవాడ నగర పాలక సంస్థకు దఖలు పరచియున్నారు. సుమారు 700 చదరపు గజాల స్థలము కలదు. సదరు స్థలములో కొంత స్థలము అభివృద్ధి కొరకు కలదు. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టము 1955 నందలి సెక్షన్ 148 (3) ప్రకారము [అనగా “In cases not covered by sub-section (1) or sub-section (2), the Commissioner shall not lease, sell or otherwise dispose of any movable or immovable property belonging to the Corporation without the previous sanction of the Corporation and of the Government] సదరు 700 చ.గజముల స్థలంలో గల, 60 అడుగుల రోడ్డుకు ఆనుకుని ఉన్న స్థలం కేటాయింపునకు సంబంధించిన అంశాన్ని కౌన్సిల్ ఆమోదం పొందిన తర్వాత ప్రభుత్వం వారి అనుమతి పొందవలసి ఉన్నది.

కావున ప్రజా ప్రయోజనాల దృష్ట్యా మసీదు వారి స్థలము 269 చదరపు గజములు హెచ్.టి. లైన్ రోడ్డు విస్తరణలో కోల్పోవుతున్నందున ప్రత్యామ్నాయముగా గతంలో ఐలా డిపార్టుమెంటు వారు విజయవాడ నగరపాలక సంస్థకు దఖలు పరచబడిన Industrial Lay out స్థలములో, 700 చ.గజముల స్థలంలో గల 60 అడుగుల రోడ్డుకు ఆనుకుని ఉన్న 269 చదరపు గజముల స్థలమును ప్రభుత్వ అనుమతికి లోబడి కేటాయించుటకు గాను గౌరవ కౌన్సిల్ వారి ముందస్తు అనుమతికి లోబడి, ది.19-4-2023న గౌరవ మేయరు గారి ముందస్తు అనుమతి తీసుకొనబడటమైనది మరియు సదరు తీర్మానము నకలును ప్రభుత్వము వారికి పంపడమైనది.

కావున, ది.19-4-2023న గౌరవ మేయర్ గారి ముందస్తు అనుమతికి లోబడి పైన తెలిపిన విధముగా ఆఫీస్ వారిచే తీసుకొనబడిన చర్యను ర్యాటిఫై చేయుటకు గాను కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(ఆర్.సి.జి6-131099/2019)

**<u>శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:</u>**

16/16- విజయవాడ మునిసిపల్ ప్రధాన కార్యాలయములో నిర్మాణ దశలో ఉన్న సెల్లార్ G+9 బిల్డింగ్ పనులు త్వరగా పూర్తి చేయవలసినదిగా, దానికి నిధులు మంజూరు చేసి పూర్తి చేసినట్లైతే వివిధ ప్రాంతాలలో ఉన్న VMC విభాగాలు అన్నీ ఒక్కచోటికి రావటమే కాకుండా కార్పోరేషన్ కి ఆదాయం వస్తుంది కనుక బిల్డింగ్ నిర్మాణ పనులకు కొంత నిధులు కేటాయించి పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ వల్లూరి N.D.S.సత్యనారాయణ మూర్తి, 33వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

17/17- 33వ డివిజన్ సత్యనారాయణపురం పూర్తిగా రెసిడెన్షియల్ ఏరియా. అటువంటి చోట డా. దమ్మలపాటి రామారావు కూరగాయల మార్కెట్ ను గతంలో మునిసిపల్ కాంప్లెక్స్ గా మార్చి ఇనుప బీరువాలు మరియు స్క్రాప్ వెల్డింగ్ షాపులకు అద్దెకు ఇచ్చినారు. ఇప్పుడు సత్యనారాయణపురం ట్రాఫిక్ బాగా పెరిగి చిన్న సందులు అవుట చేత ప్రజలు బాగా ఇబ్బంది పడుతున్నారు. కూరగాయల మార్కెట్ ఈ డివిజన్ లో లేదు. ప్రజలు కూరగాయలకు BRTS రోడ్డు దాటి వేరే చోటికి వెళ్లి తెచ్చుకోవలసిన క్రమంలో BRTS రోడ్డులో చాలా యాక్సిడెంట్లు జరిగి ప్రజలు చనిపోవడం మరియు గాయపడటం జరుగుచున్నది. కావున, డాక్టర్ దమ్మలపాటి రామారావు కూరగాయల మార్కెట్ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాల్సిందిగా మరియు ఇనుప సామాను తయారీ షాపులు వేరే చోటికి మార్చవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

18/18- 33వ డివిజన్ లో ఉన్న హనుమాన్ వీధి, శివాలయం వీధి మరియు నాగేశ్వర రావు పంతులు వీధులు ప్రధాన రహదారులుగా ఉన్నవి. ఈ వీధులలో 6 బ్యాంకులు, 25 పోస్టాఫీసులు మరియు ESI హాస్పటల్ ఉన్నది. ప్రముఖంగా శివాలయం కలదు. ఈ వీధులన్నీ చిన్నవి కావడం వలన ట్రాఫిక్ కు చాలా ఇబ్బంది కలుగుచున్నది. 3వ నెంబరు బస్సు దారి కూడా ఇటు నుండి వెళ్ళును. ఈ పరిస్థితులలో హాకర్స్ చాలా ఎక్కువ రోడ్ల మీద మరియు చిన్న సందులలో బళ్ళు పెట్టడం వలన ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఏమాత్రము వీటి పైన శ్రద్ధ పెట్టడం లేదు. కావున హాకర్స్ అందరినీ ప్రక్కన ఉన్న G.S.Raju Road లోనికి మార్చవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

19/19- నగరపాలక సంస్థ షాపింగ్ కాంప్లెక్స్ లలో షాపులు తీసుకుని అద్దె చెల్లించని బకాయిదారుల నుంచి కార్పోరేషన్ కు రావలసిన ఆదాయాన్ని వసూలు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

20/20- కార్పోరేషన్ కి చెందిన కళ్యాణమండపాలు అద్దెలు సకాలములో వసూలు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ చన్నగిరి రామమోహనరావు, 32వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

21/21- 32వ డివిజన్ లో వీధి పేర్ల బోర్డులు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను. పది వీధులకు బోర్డులు కలవు. మిగిలిన పది వీధులకు బోర్డులు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

22/22- రాష్ట్ర వ్యాపితంగా ముస్లిం సోదరులు పవిత్ర పుణ్య స్థలమైన "మక్కా" యాత్రకు ఎక్కువగా వెళ్ళుచున్నారు. మక్కా యాత్రకు వెళ్ళు వారికి విజయవాడ నగరానికి అతి దగ్గరలో గన్నవరం విమానాశ్రయం ఉన్నది. ఇటీవల గన్నవరం విమానాశ్రయం నుండి కువైట్, షిర్డీ తదితర ప్రాంతాలు వెళ్ళుటకు విమాన సర్వీసులు ప్రారంభించబడినవి. మక్కా యాత్రకు వెళ్ళు ముస్లిం సోదరులు హైదరాబాద్ వెళ్లి విమాన సర్వీసు ఉపయోగించుకొనుచున్నారు. కోస్తా ఆంధ్ర ప్రాంతంలో అభివృద్ధి చెందుచున్న గన్నవరం విమానాశ్రయం మక్కా యాత్రకు ఉపయోగపడు విధంగా 2018 మే 12వ

తేదీన అప్పటి రాష్ట్ర ప్రభుత్వం విజయవాడ విద్యాధరపురం గుప్తా సెంటర్ లోని షాదీఖానా స్థలం వద్ద ముస్లిం సోదరులకు ఉపయోగపడు విధంగా "హజ్ హౌస్" నిర్మాణానికి నిధులు కేటాయిస్తూ శంఖుస్థాపన చేసి ఉన్నారు. కానీ, నిర్మాణ పనులు ప్రారంభించబడలేదు.

కోస్తా ప్రాంత ముస్లిం సోదరులు "మక్కా" యాత్రకు వెళ్ళుటకు విజయవాడ విద్యాధరపురం షాదీఖానా స్థలం వద్ద "హజ్ హౌస్" నిర్మాణం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి నిర్మించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

23/23- విజయవాడ నగరంలో నివాస గృహాలు లేని పేదవారికి నివాస గృహాలు కేటాయించుటకు AP టిడ్కో పథకం ద్వారా నిర్మించబడిన 6576 నివాస గృహాలను అర్హులైన లబ్దిదారులుగా గుర్తించబడిన వారికి వెంటనే కేటాయించి అప్పగించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి వల్లభనేని రాజేశ్వరి, 26వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

24/24- 26వ డివిజన్ లోని పటేల్ రోడ్డులో ఐరన్ గర్ డర్ పడిపోయినందువలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కావున కొత్త ఐరన్ గర్ డర్ నిర్మించవలసినదిగా కోరుతున్నాను.

25/25- 26వ డివిజన్ లోని కొన్ని ఇళ్ళకి నీటి మీటర్ మరియు టాప్ కనెక్షన్ కలవు. కావున ఆ ఇళ్ళకి నీటిపన్ను తొలగించవలసినదిగా కోరుచున్నాను.

26/26- 26వ డివిజన్ మాచవరం లోని స్మశానం గోడ పాడైపోయి పడిపోయినందువలన గోడను నిర్మించవలసినదిగా కోరుతున్నాను.

**శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

27/27- 64 మంది కార్పోరేటర్లకు కేటాయించిన వార్డు బడ్జెట్ ను తప్పనిసరిగా ఆ డివిజన్ కార్పోరేటర్ పెట్టిన ప్రతిపాదనలు అమలు జరిగే విధంగా చర్యలు తీసుకొనవలసినదిగా కోరుచున్నాను.

28/28- పటమట "చెన్నుపాటి రామకోటయ్య" ఇండోర్ స్టేడియం పాడయిపోయి క్రీడాకారులకు అసౌకర్యముగా ఉన్నది. కావున యుద్ధప్రాతిపదికన స్టేడియం లోని ఫ్లోరింగ్ బోర్డును రిపేరు చేయించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

29/29- JD నగర్ లో ఉన్న రెండు మంచినీటి సరఫరా ట్యాంకులలో బోర్ల నీరు కాకుండా కృష్ణా నది నీరు వచ్చే విధంగా ట్యాంకులలో నింపి ప్రజలకు మంచినీటిని సరఫరా చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానారెడ్డి, 30వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

**30/30-** 30వ డివిజనులో గల రైల్వే వారి యొక్క స్థలాలు పల్లంగా గోతులతో, చెత్తా చెదారంతో, ముళ్ళ చెట్లతో మురికికూపంగా ఉండుట వలన "దోమలు" విపరీతంగా పెరుగుట వలన స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుచున్నారు, అనారోగ్యమునకు గురి అవుచున్నారు.

అందువలన అధికారులు రైల్వే వారితో సంప్రదింపులు జరిపి సదరు ప్రాంత అభివృద్ధికి తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

31/31- నగరపాలక సంస్థ నందు 24 హెల్త్ అసిస్టెంట్ పోస్టులు వుండగా 18 మంది హెల్త్ అసిస్టెంట్ లు పని చేయుచున్నారు. 88 మంది శానిటరీ మేస్త్రీలు పోస్టులు వుండగా 73 మంది మాత్రమే పనిచేయుచున్నారు.

సదరు అంశములు దృష్టి నందుంచుకుని అర్హులైన వారిని (పదోన్నతి) సదరు పోస్టులలో నియమించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

32/32- స్థానికంగా నిర్మించిన Y.S.R హెల్త్ క్లినిక్ భవనమునకు కాంపౌండ్ వాల్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ వల్లూరి N.D.S. సత్యనారాయణ మూర్తి, 33వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

33/33- 33వ డివిజనులో వున్న G.S.Raju రోడ్డులో గల కర్మల భవనం పూర్తిగా శిధిలావస్థలో వున్నది. అది ఇప్పుడు స్థానిక ప్రజలకు ఉపయోగకరంగా లేదు. ఆ భవనం పూర్తిగా నిర్మించి మరల ప్రజలకు అందుబాటులోకి తేవలసి యున్నది. శ్రీ గాయత్రి సొసైటీ వారు గత 14 సం.లుగా విజయవాడ నగరములో ప్రజలకు సేవా కార్యక్రమములు నిర్వహించుచున్నారు. శ్రీ గాయత్రి సొసైటీ వారు ముందుకు వచ్చి ఆ కర్మల భవనమును వారి స్వంత నిధులతో నిర్మించి ప్రజలకు నామమాత్రము నిర్వహణ ఖర్చుతో నిర్వహిస్తామని వ్రాతపూర్వకముగా తెలిపారు. కావున, ఆ కర్మల భవనాన్ని శ్రీ గాయత్రి సొసైటీ వారు వారి స్వంత నిధులతో పూర్తిగా నిర్మించి మరియు నామమాత్రపు నిర్వహణ ఖర్చుతో నిర్వహించేలా లీజుకు ఇవ్వవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

34/34- విజయవాడ నగరపాలక సంస్థ ద్వారా సప్లయి చేయబడు మంచినీరు వాటర్ పైపు లైన్లు లీకేజీ వలన అనేక ప్రాంతాలలో ప్రజలకు మంచినీరు సరిపోవకపోవడం వలన ప్రస్తుత వేసవి కాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. అలాగే గతంలో వేయబడిన బోరింగ్ పంపుల నుండి నీరు రావడం లేదు. వాటికి రిపేర్లు చేపట్టాల్సి ఉన్నది.

కావున వాటర్ పైపు లైన్ల లీకేజీల నివారణకు మరియు బోరింగ్ పంపులు రిపేర్లు చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

35/35- విజయవాడ పాత రాజరాజేశ్వరీ పేట మరియు కొత్త రాజరాజేశ్వరీ పేట మధ్య మార్గంలో ఉన్న రైల్వే గేటు వలన తరచు ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుచున్నవి. ప్రయాణీకులు మరియు వాహనదారుల ఇబ్బందుల నివారణకు రైల్వే లైన్లు క్రింద భాగంలో "సబ్-వే" నిర్మాణమునకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి అవుతు శ్రీశైలజ రెడ్డి, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదనలు:**

36/36- 58వ డివిజన్ లోని 258వ సచివాలయ పరిధి లోని KL రావు రోడ్డు మరియు దానికి పేరలల్ గా ఉన్న రోడ్డులకు మరియు శివాలయమునకు రెండు వైపులా వున్న రోడ్లకు ఇరువైపులా సైడ్ డ్రైన్ మరమ్మత్తులు చేయించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

37/37- 58వ డివిజన్ లోని IRR రోడ్డు నుండి వినాయక నగర్ కాలనీ మరియు పెట్రోల్ బంకు ప్రక్కనున్న రోడ్డు మరికొన్ని ఏరియాలలో క్రొత్తగా వున్న ఏరియాలలో తాత్కాలిక రోడ్లుగా నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

38/38- 58వ డివిజన్ లోని ఆంధ్రప్రత్రిక కాలనీ, ఆంధ్రప్రభ కాలనీల యందు తరచూ UGD లైన్స్ పొంగి పొర్లుట వలన అచట నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుచున్నారు. కావున వెంటనే ఆ ఏరియా మొత్తం UGD లైన్స్ ను రిపేరు చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

39/39- మసీదు వీధి నుండి శ్రీలంక కొండకు వెళ్ళే దారి లోని మోయిన్ బేగ్ స్ట్రీట్ లోని మెట్ల మార్గమును పునః నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**సెక్రటరీ,**
**విజయవాడ నగరపాలక సంస్థ.**

టు:

అందరు వార్డు మెంబర్లకు,
కో-ఆప్టెడ్ మెంబర్లకు
మరియు ఎక్స్-అఫీషియో మెంబర్లకు,
గౌరవ మేయరు గారికి,
డిప్యూటీ మేయరు గార్లకు.

నకలు: అందరు సూపరింటెండెంట్లకు,
,, అందరు శాఖాధిపతులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ గారికి,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, కమీషనరు, ఐలా, జవహర్ ఆటోనగర్ గేటు వద్ద, పటమట, విజయవాడ వారికి.
,, కమీషనరు గారి టేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

**Council Supplementary Agenda – U/s.88(J) for the Council Meeting Dt.27-04-2023**

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు**

***

**శ్రీ ముసునూరు సుబ్బారావు, కో-ఆప్టెడ్ మెంబరు గారి ప్రతిపాదనలు:**

40/40- 3వ డివిజన్ శ్రీ దేవినేని రాజశేఖర్ (నెహ్రూ) రోడ్డు (పాత మహానాడు రోడ్డు) నుండి కరెన్సీ నగర్, బల్లెం వారి వీధి వరకు గల పంటకాలువను 20 అడుగుల నుండి 6 అడుగుల వెడల్పుగా కుదించి నిర్మించుటకు ప్రతిపాదించుచున్నాను.

సదరు ఏరియాలో 20 అడుగుల వెడల్పు పంటకాలువ అవసరం లేదని గతంలో మన అధికారులు కూడా పరిశీలించి అంచనాలు తయారు చేసినారు. దీనివలన దోమలు విపరీతంగా పెరిగిపోయి కరెన్సీ నగర్ నుండి పటమట NTR బొమ్మ వరకు గల అన్ని కాలనీల వారు ఇబ్బందులకు గురవుచున్నారు. కనుక అత్యవసరంగా భావించి సదరు ప్రతిపాదనను ఆమోదించి తగు చర్యలు తీసుకోగలందులకు ప్రతిపాదించుచున్నాను.

41/41- 3వ డివిజన్ శ్రీరామచంద్ర నగర్ నందు బండి అప్పారావు అను వారి స్థలం నుండి షుమారు 40 మీటర్లు పొడవు సేకరించి వారికి బాండ్లు ఇచ్చి రోడ్డు వేయుటకు ప్రతిపాదించుచున్నాను. సదరు రోడ్డు ఏర్పాటు చేయుట వలన సర్వీసు రోడ్డు నుండి నేరుగా బల్లెం వారి వీధి వరకు రోడ్డు ఏర్పాటు కాగలదు. చాలా సంవత్సరముల నుండి స్థానిక ప్రజలు కోరుచున్నందున వెంటనే ఆమోదించి చర్యలు తీసుకోగలందులకు ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి కుక్కల అనిత, 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

42/42- 24వ డివిజన్ లోని డివిజన్ ప్రజల కోరిక మేరకు చిన్న చిన్న కార్యక్రమాలకు మరియు మీటింగ్ లకు ఒక ఫంక్షన్ హాల్ ను IGMC Stadium Complex లో గానీ లేదా మీ సేవ పైన గానీ లేదా మరియు డివిజనులో ఏదైనా, ఎక్కడైనా కార్యక్రమాలకు చిన్న ఫంక్షన్ హాలు ఏర్పాటు చేయమని ప్రజలు ఎన్నో సార్లు తెలియజేశారు. కావున మా యందు దయ ఉంచి డివిజన్ ప్రజల కోరిక మరియు ఆశ మేరకు ఒక ఫంక్షన్ హాలు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ చింతల సాంబశివరావు, 14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

43/43- 14వ డివిజన్ నందు గల అంబేద్కర్ నగర్ లో నగరపాలక సంస్థకు సంబంధించిన చిన్న హాస్పటల్ కలదు. ఈ హాస్పటల్ కు 12వ డివిజన్, 13వ డివిజన్, 14వ డివిజన్ కు సంబంధించిన ప్రజలందరికీ ఈ హాస్పటల్ లోనే వైద్యం జరుగుతున్నది. మరియు ఈ హాస్పటల్ కు స్థలము చాలక పరికరాలు వచ్చి కూడా అనువైన స్థలము లేక నిరుపయోగమైనది కావున డివిజన్ లోని చిన్న వంతెన సెంటర్ నందు గల స్థలము నందు హాస్పటల్ నిర్మించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

44/44- 14వ డివిజన్ నందు గల అంబేద్కర్ నగర్ లో ఎండోమెంటు వారి స్థలము 4 ఎకరాల 50 సెంట్లు ఉన్నది. అది నాలుగు రోడ్ల జంక్షన్ అవడం వలన గంజాయి త్రాగేవారు మరియు మందు త్రాగేవారు ఎక్కువగా ఉండుట వలన స్థానిక ప్రజలు ఇబ్బంది పడుచున్నారు. కావున, ఆ యొక్క స్థలమునకు

ప్రహరీ ఏర్పాటు చేయడం వలన ప్రక్కన ఉన్న 800 కుటుంబాల వారికి ఇబ్బంది లేకుండా ఉంటుందని భావిస్తూ లేదా ఎండోమెంటు వారికి సిఫార్సు చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:**

45/45- విజయవాడ నగర వ్యాప్తంగా పేద ప్రజలకు పెనుభారం అయిన, ప్రజలు వ్యతిరేకిస్తున్న "చెత్త మీద" పన్నును ఎత్తివేయాలని కోరుతూ విజయవాడ కార్పోరేషన్ నుండి తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపవలసినదిగా కోరుతున్నాను.

**శ్రీ వెంకట సత్యనారాయణ, 18వ వార్డు మెంబరు & YSRCP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

46/46- 18వ డివిజన్ నందలి "మాదాల వెంకటేశ్వర రావు" రోడ్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజి మరియు మంచి నీటి పైపు లైన్ పనులు పూర్తి అయినందున సదరు రోడ్డుకు సి.సి. రోడ్డు వేయుటకు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

47/47- 18వ డివిజన్ నందలి "కొరె నామయ్య వీధి" లో అండర్ గ్రౌండ్ డ్రైనేజి మరియు మంచి నీటి పైపు లైన్ పనులు పూర్తి అయినందున సదరు రోడ్డుకు సి.సి. రోడ్డు వేయుటకు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

48/48- 18వ డివిజన్ నందలి "ఆంథోనీ వీధి" లో అండర్ గ్రౌండ్ డ్రైనేజి మరియు మంచి నీటి పైపు లైన్ పనులు పూర్తి అయినందున సదరు రోడ్డుకు సి.సి. రోడ్డు వేయుటకు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ది.27-04-2023 గురువారం ఉదయం గం.10.30 ని.లకు జరుగు సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

49/49- విజయవాడ నగరపాలక సంస్థ వాహనముల డిపో యందు అవుట్ సోర్సింగ్ క్లీనర్ గా పని చేయుచున్న శ్రీ చెక్కా రాజేష్ అజిత్ సింగ్ నగర్ ఎక్సెల్ ప్లాంట్ నందు వచ్చిన చెత్తను "బాబ్ కాట్" తో చదును చేయుచున్న సందర్భములో హైడ్రాలిక్ లోడర్ జారి అతని మెడపై పడటంతో సంఘటనా స్థలంలోనే మరణించటం జరిగినది. సదరు సంఘటన ది.31-12-2022 మధ్యాహ్నం జరిగినది.

కావున, శ్రీమతి చెక్కా దీప్తి, W/o.చెక్కా రాజేష్ గారికి అదనపు ఎక్స్ గ్రేషియా క్రింద రూ.5,00,000/- (అక్షరాల రూపాయలు ఐదు లక్షలు) కార్పోరేషన్ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకు, అర్హతను బట్టి APCOS ఉద్యోగము మరియు JNNURM పథకము క్రింద ఒక గృహము కేటాయించు విషయములో తగు నిర్ణయము చేయవలసినదిగా కౌన్సిలు వారిని కోరుతున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.V1-100650/2023)

50/50- విజయవాడ నగర పాలక సంస్థ వర్క్ డివిజన్-3 పరిధిలో ఉన్న వారధి నుంచి రామలింగేశ్వర నగర్ డి.పి.స్టేషన్ వరకు ప్రస్తుతం ఉన్న ఇరిగేషన్ రిటైనింగ్ వాల్‌కు (Phase-2) ఎదురుగా కాంపౌండ్

వాల్ నిర్మించాలని ఎగ్జిక్యూటివ్ అధికారి వారు ఆదేశించారు. ప్రస్తుతం 65 మీటర్ లకు గాను పని పూర్తియింది. మిగిలిన 1100 మీటర్ లకు గాను ఎగ్జిక్యూటివ్ అధికారి వారు అంచనాలు తయారు చేయాలని ఆదేశించియున్నారు మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుచున్నందున ఆ స్థలము ఆక్రమణలకు గురికాకుండా కాంపౌండ్ వాల్ నిర్మించవలసినదిగా ఎగ్జిక్యూటివ్ అధికారి వారు ఆదేశించారు.

కావున ఎగ్జిక్యూటివ్ అధికారి వారి ఆదేశములను అనుసరించి కాంపౌండ్ వాల్ నిర్మించుటకు రూ.197.40 లక్షలకు అంచనాలు తయారుచేయుట జరిగింది. ఈ దిగువ తెలుపబడిన పనిని చేయుటకు అగు వ్యయము రూ.197.40 లక్షలు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులలో చేపట్టుటకు ప్రతిపాదనలను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

| *S.No.* | *Div. No.* | *Name of the work* | *Est. Amount Rs. in Lakhs* |
|---|---|---|---|
| 1 | 18 | Construction of Compound wall Opposite to Irrigation Retaining wall from Varadhi to Bhupeshgupta nagar DP station Ramalingeswara nagar . | 197.40 |
| | | **Total** | **197.40** |

పై తెలుపబడిన పనులు చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా పనిని చేయుటకు అగు వ్యయము రూ.197.40 లక్షలు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులలో చేపట్టుటకు పరిపాలన ఆమోదము కొరకు కౌన్సిల్ వారి అనుమతి కోరటమైనది.

(Rc.EE-III-106414/2023)

51/51- విజయవాడ మహాత్మా గాంధీ రోడ్ లో ఉన్న VMC గెస్ట్ హౌస్ ప్రాంగణమును తాత్కాలికముగా కమీషనర్, APCRDA వారికి కేటాయించుచూ సదరు గెస్ట్ హౌస్ నకు అవసరమైన మరమ్మత్తులు / ఆధునీకరణ చేసి గౌరవ ప్రధాన న్యాయమూర్తి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారి అధికారిక నివాస వసతి ఏర్పాటు చేయుటకు, గౌరవ ప్రధాన న్యాయమూర్తి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారికి శాశ్వత నివాస వసతి కల్పించిన తర్వాత పేర్కొన్న ప్రాంగణాన్ని తిరిగి ఇవ్వాలనే షరతుతో తీర్మానించిన కౌన్సిల్ వారి తీర్మానం నెం.94, ది.21-12-2019 ను చదవడమైనది.

కౌన్సిల్ వారి తీర్మానము ప్రకారము విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ అధికారులు VMC గెస్ట్ హౌస్ ప్రాంగణాన్ని APCRDA వారికి స్వాధీనపరచిన తదుపరి, APCRDA వారు VMC గెస్ట్ హౌస్‌కు మరమ్మతులు / పునరుద్ధరణ పనులను చేపట్టి సదరు ప్రాంగణమును అప్పటి గౌరవ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఆంధ్రప్రదేశ్ వారికి అధికారిక శాశ్వత నివాస వసతి ఏర్పాటు చేయడమైనది.

ప్రస్తుత గౌరవ ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు, వారి అధికారిక నివాస ప్రాంగణములో వున్న క్యాంప్ ఆఫీస్ భవనంపై 1వ అంతస్తు నిర్మాణం కొరకు కమీషనరు, APCRDA వారి ప్రతిపాదనపై MA&UD డిపార్టుమెంటు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు విజయవాడ నగరపాలక సంస్థ యొక్క అంగీకారమును కోరియున్నారు.

అందుపై, VMC గెస్ట్ హౌస్ ప్రాంగణము నందు వున్న గౌరవ ప్రధాన న్యాయమూర్తి అధికారిక నివాసములో ప్రస్తుత క్యాంప్ ఆఫీస్ భవనముపై APCRDA వారిచే 1వ అంతస్థు నిర్మాణానికి, గౌరవ

ప్రధాన న్యాయమూర్తి గారికి శాశ్వత నివాస వసతిని ఏర్పాటు చేసిన తదుపరి VMC గెస్ట్ హౌస్ ప్రాంగణమును తిరిగి విజయవాడ నగరపాలక సంస్థకు అప్పగించు షరతుపై మేయర్ గారి ముందస్తు ఆమోదముతో విజయవాడ నగరపాలక సంస్థ అంగీకారమును ప్రభుత్వం వారికి పంపుచూ తీసుకున్న చర్యను ర్యాటిపై నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.N5-136109/2019)

52/52- కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ పరిపాలన విభాగము వారి ఉత్తర్వుల సంఖ్య 4617740/RADP/2021/Q2-1, తేది.17-08-2021 ద్వారా 15వ ఆర్థిక సంఘము 2020-21 నకు మొదటి విడతగా విజయవాడ నగరపాలక సంస్థ వారికి మంజూరు చేసిన నిధులలో విజయవాడ నగర పాలక సంస్థ వారి CR No.MC/2021-22/415, Dt.15-07-2021 ద్వారా ఎంపిక చేసి 17 పనులకు పరిపాలన మంజూరు ఇచ్చినారు. ఆపనులలో వరుస నెం.15వ పని అయిన "వి.యం.సి పరిధిలో గల 16వ డివిజన్ నందు గీతా నగర్ నుండి భూపేష్ గుప్తా నగర్ వరకు గల కృష్ణా నది కట్ట వెంబడి ఎయిర్ క్వాలిటీ ఇంప్రూవ్మెంట్ లో భాగముగా "రక్షణ కంచె, గ్రీనరీ మరియు బ్లాక్ ప్లాంటేషన్ అభివృద్ధి చేయుట" పని నిమిత్తము రూ.94.00 లక్షలు కేటాయించినారు. తదుపరి ఈ పని కొరకు ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ ద్వారా 10 సార్లు టెండర్ పిలిచినను టెండర్ నందు ఎవరూ పాల్గొనలేదు.

అందుపై, వి.యం.సి పరిధిలో గల 16వ డివిజన్ నందు గీతా నగర్ నుండి భూపేష్ గుప్తా నగర్ వరకు గల కృష్ణా నది కట్ట వెంబడి ఎయిర్ క్వాలిటీ ఇంప్రూవ్మెంట్ లో భాగముగా రక్షణ కంచె, గ్రీనరీ మరియు బ్లాక్ ప్లాంటేషన్ (రీచ్-1) మరియు (రీచ్-2) లుగా అభివృద్ధి చేయుటకు కమీషనర్, విజయవాడ నగరపాలక సంస్థ వారి ఆదేశములను అనుసరించి 15వ ఆర్థిక సంఘము 2020-21నకు (మొదటి విడత) నిధుల నుండి Proceedings 4617740/RADP/2021/Q2-1, తేది.17-08-2021 కమిషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ పరిపాలన విభాగము వారి ఉత్తర్వుల నందు మంజూరు కాబడిన వరుస నెం.15వ పనికి బదులుగా ఈ దిగువ తెలిపిన విధముగా రివైజ్డ్ ADP మంజూరు కొరకు కమిటీ వారి ద్వారా ప్రభుత్వము వారిని కోరవలసియున్నది.

**పట్టిక-I (As per sanctioned ADP)**

| *Sl. No.* | *Name of the work as per sanctioned ADP* | *Estimate Amount in Rs.* | *Remarks* |
|---|---|---|---|
| 1 | Development of protection fencing, Greenery & Block plantation for Air Quality Improvement in VMC vacant site from Geeta Nagar to Bhupesh Gupta Nagar along Krishna River bank in 16th Division (Approx 1.20 Acres)" | 94,00,000 | టెండర్ నందు ఎవరూ పాల్గొన లేదు. |

**పట్టిక-II (Revised ADP Proposals)**

| *Sl. No.* | *Name of the work as per Revised ADP* | *Estimate Amount in Rs.* |
|---|---|---|
| 1 | Development of protection fencing, Greenery & Block plantation for Air Quality Improvement in VMC vacant site from Geeta Nagar to Bhupesh Gupta Nagar along Krishna River bank in 16th Division (Reach-1). | 47,95,000 |

| | | |
|---|---|---|
| 2 | Development of protection fencing, Greenery & Block plantation for Air Quality Improvement in VMC vacant site from Geeta Nagar to Bhupesh Gupta Nagar along Krishna River bank in 16th Division (Reach-2). | 46,05,000 |
| | Total | **94,00,000** |

పైన తెలిపిన పనులకు గాను రివైజ్డ్ ADP మంజూరు కొరకు కమిటీ వారి ద్వారా ప్రభుత్వము వారిని కోరుటకు ది.10-04-2023వ తేదీన కౌన్సిల్ వారి అనుమతికి లోబడి గౌరవ మేయరు గారు ముందస్తు అనుమతి ఇచ్చియున్నారు. కావున కౌన్సిల్ వారి అనుమతికి లోబడి గౌరవ మేయరు గారి ముందస్తు అనుమతితో తీసుకున్న చర్యను ర్యాటిఫై చేయవలసినదిగా కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(Rc.E3-PD-III(Parks)-115611/2021)

53/53- కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ పరిపాలన విభాగము వారి ఉత్తర్వుల సంఖ్య 4561427/2021/Q2-1, తేది.02-11-2022 ద్వారా 15వ ఆర్థిక సంఘము 2021-22 నకు ఎ.డి.పి (ఇన్సెంటివ్ అమౌంట్ తో కలిపి) విజయవాడ నగరపాలక సంస్థ వారికి మంజూరు చేసిన నిధులలో విజయవాడ నగర పాలక సంస్థ వారి CR No.MC/2022-23/418, Dt.31-10-2022 ద్వారా ఎంపిక చేసి 34 పనులకు పరిపాలన మంజూరు ఇచ్చినారు. ఆ పనులలో ఈ క్రింది పనులను కేటాయించినారు.

| *Sl. No.* | *Name of the work* | *Estimated Amount (Rs. in Lakhs)* | *Sl. No. in list* |
|---|---|---|---|
| 1 | పోలీస్ కంట్రోల్ జంక్షన్ చుట్టూ పార్క్ ను అభివృద్ధి పరుచుట (RD 2.1) | 82.50 | 22 |
| 2 | పోలీస్ కంట్రోల్ జంక్షన్ డస్ట్ ఫ్రీ గా అభివృద్ధి పరుచుట (RD 1.8) | 80.00 | 25 |
| 3 | ఏలూరు కాలువ వెంబడి తుమ్మలపల్లి కళాక్షేత్రం నుండి ఏలూరు కాలువ లాకుల వరకు గ్రీనరీ మరియు సుందరీకరణ చేయుట (RD 2.1) | 100.00 | 16 |
| | | **262.50** | |

తదుపరి క్రమ సంఖ్య 1, 2 పనుల కొరకు ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ ద్వారా 2 సార్లు టెండర్ పిలిచినను టెండర్ నందు ఎవరూ పాల్గొనలేదు. అందుపై, పోలీస్ కంట్రోల్ జంక్షన్ చుట్టూ డస్ట్ ఫ్రీ గా అభివృద్ధి చేయుటకు కమీషనర్, విజయవాడ నగర పాలక సంస్థ వారి ఆదేశములను అనుసరించి 15వ ఆర్థిక సంఘము 2021-22నకు ఎ.డి.పి (ఇన్సెంటివ్ అమౌంట్ తో కలిపి) నిధుల నుండి Proceedings 4561427/2021/Q2-1, తేది.02-11-2022 కమిషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ పరిపాలన విభాగము వారి ఉత్తర్వుల నందు మంజూరు కాబడిన వరుస నెం.22, 25, 16వ పనులకు బదులుగా ఈ దిగువ తెలిపిన విధముగా రివైజ్డ్ ADP మంజూరు కొరకు కమిటీ వారి ద్వారా ప్రభుత్వము వారిని కోరవలసియున్నది.

**పట్టిక-I (As per sanctioned ADP)**

| *Sl. No.* | *Name of the work* | *Estimated Amount (Rs. in Lakhs)* | *Sl. No. in list* |
|---|---|---|---|
| 1 | Development of Park around Police Control Room junction (RD 2.1) | 82.50 | 22 |
| 2 | Development of Police Control Room junction for dust free (RD 1.8) | 80.00 | 25 |
| 3 | Development of greenery and beautification of Eluru canal bund from Tummalapalli Kalakshetram to Eluru Locks bridge (RD 2.1) | 100.00 | 16 |
| | | **262.50** | |

**పట్టిక-II (Revised ADP Proposals)**

| *Sl. No.* | *Name of the work as per Revised ADP* | *Estimate Amount in Rs. in Lakhs* |
|---|---|---|
| 1 | Development of Police Control Room Junction (North & East side corners) for dust free | 49.50 |
| 2 | Development of Police Control Room Junction (North West corners) for dust free | 49.50 |
| 3 | Development of Police Control Room Junction (South & East side corners and part of S/W side corners) for dust free | 49.50 |
| 4 | Development of Footpath on bridges near Police Control Room (PCR) Junction | 49.20 |
| 5 | Development of Park around Police Control room Junction | 49.50 |
| 6 | Development of Greenery in park around Police Control room Junction | 15.30 |
| | Total | **262.50** |

పైన తెలిపిన పనులకు గాను రివైజ్డ్ ADP మంజూరు కొరకు కమిటీ వారి ద్వారా ప్రభుత్వము వారిని కోరుటకు ది.10-04-2023వ తేదీన కౌన్సిల్ వారి అనుమతికి లోబడి గౌరవ మేయరు గారు ముందస్తు అనుమతి ఇచ్చియున్నారు. కావున కౌన్సిల్ వారి అనుమతికి లోబడి గౌరవ మేయరు గారి ముందస్తు అనుమతితో తీసుకున్న చర్యను ర్యాటిఫై చేయవలసినదిగా కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(Rc.E3-PD-III(Parks)-101739/2023)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

## విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషస్ చట్టములోని సెక్షస్-88 (కె) ననుసరించి కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

***

54/54- రాష్ట్ర ప్రభుత్వం వారు G.O.Ms.No.6. I&CAD (PW-CA-III) Department, Dt.27.01.2014 నందు రూ.47.52 కోట్లకు నిధులను మంజూరు చేసి విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ పరిధిలో కృష్ణా డెల్టా వ్యవస్థల ఆధునీకరణ క్రింద పెద్ద అవుట్ ఫాల్ డ్రెయిన్‌లు మరియు రైల్వేట్రాక్‌ల పై కల్వర్టుల నిర్మాణము కొరకు వన్ టైమ్ డిపాజిట్ గా విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్‌కు మంజూరు చేయడమైనది.

తదనుగుణముగా కౌన్సిల్ తీర్మానం నెం.21/127, తేది.05-08-2015 ప్రకారము విజయవాడ సెంట్రల్ నియోజకవర్గము నందు 26 పనులు ప్రతిపాదించి రైల్వే డిపార్ట్మెంట్ వారికి రూ.7.77 కోట్లు డిపాజిట్ చేయడమైనది. ఈ నిధులతో రైల్వే డిపార్ట్మెంట్ వారు బుడమేరుకు అనుసంధానం చేయుచూ డ్రైన్ల నిర్మాణాన్ని చేపట్టవలసి వున్నది.

తదుపరి, రూ.461.01 కోట్ల రూపాయలతో చేపట్టిన M/s. L&T Ltd., వారిచే చేపట్టిన సమగ్ర స్టార్మ్ వాటర్ డ్రైయిన్ ప్రాజెక్ట్ లో స్థల వివాదములు మరియు ఇతర కారణములతో కొన్ని పనులు చేపట్టకపోగా, కొన్ని పనులు రద్దు కావడంతో, బుడమేరు గ్రాంట్ క్రింద చేపట్టిన పనుల స్థితి ఈ క్రింది విధముగా వున్నది.

**Irrigation Grant -Budameru Drains (Rs.47.52 Cr.)**

| | | | |
|---|---|---|---|
| a. | కేటాయింపు | - | - రూ. 4752.00 లక్షలు. |
| b. | ఆమోదం పొందిన పనులు | - 36 | - రూ. 4656.35 లక్షలు. |
| c. | పూర్తి అయిన పనులు | - 22 | - రూ. 2952.67 లక్షలు |
| d. | పనులు ప్రారంభించి ఆగి పోయినవి | - 2 | - రూ. 233.02 లక్షలు |
| e. | ప్రారంభం కానీ పనులు | - 9 | - రూ. 794.54 లక్షలు |
| f. | రద్దు కాబడిన పనులు | - 3 | - రూ. 491.39 లక్షలు |
| g. | విడుదల కాబడిన నిధులు | - | - రూ. 4752.00 లక్షలు |
| h. | ఖర్చు (54.29%) | - | -రూ.2579.94 లక్షలు |

**నగర పాలక సంస్థ వద్ద గల మిగులు నిధులు 12-02-2020 నాటికి - రూ. 1950.00** లక్షలు

పై తెలిపిన మిగులు నిధులు వినియోగించుకోవడానికి, VMC ది.12.02.2020 నాటి కౌన్సిల్ తీర్మానం CR No.129 మరియు ది.22.06.2020 నాటి CR No.**28**ల ద్వారా కొన్ని పనుల మంజూరు కొరకు రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించడమైనది. ఈ పనుల ద్వారా బుడమేరు రివులెట్ పునరుజ్జీవనం మరియు సుందరీకరణ పనులను చేపట్టడానికి G.O.Rt.No.327, MA&UD Department, తేది.23.07.2020లో ప్రభుత్వం ఆమోదించడమైనది.

**ది.12.02.2020 నాటి కౌన్సిల్ తీర్మానం CR No.129 మరియు ది.22.06.2020 నాటి CR No.28 ల ద్వారా ప్రతిపాదించి ఆమోదం పొందిన పనుల వివరములు.**

**TABLE – I:**

| *Sl.No* | *Name of work* | *Estimate Amount (Rs. In lakhs)* |
|---|---|---|
| **As per CR No.129, Dt.12.02.2020** | | |
| 1 | Rejuvenation of Budameru Canal Bund from Rajarajeswaripet to Ayodhya Nagar (Budameru Bridge) (Reach – 1) | 950.00 |
| 2 | Construction of Bridge connecting to Madhya Katta (Budamerukatta) to Madhura Nagar on Eluru Canal | 500.00 |
| **As per CR No.28, Dt.22.06.2020** | | |
| 3 | Construction of CC Drains and Re-grading the existing Drains in NSC Bose Nagar (Kandrika) area in 64th Division | 150.00 |
| 4 | Construction of CC Drains and Re-grading the existing drains in LBS Nagar and Patel Nagar in 62nd Division | 150.00 |
| 5 | Construction of CC Drains in Santhi Nagar area in 61st Division. | 80.00 |
| 6 | Construction of CC Drains in Nandamuri Nagar Area in 58th Division | 120.00 |
| | **Total amount** | **1950.00** |

**పై తెలిపిన పనుల ప్రస్తుత స్థితి Table-II నందు తెలపడమైనది.**

**TABLE – II:**

| *Sl. No.* | *Name of work* | *Estimate Amount (Rs. In Lakhs)* | *Expenditure till date (Rs. In Lakhs)* | *Balance available (Rs. In Lakhs)* | *Status of works* |
|---|---|---|---|---|---|
| 1 | Rejuvenation of Budameru Canal Bund from Rajarajeswaripet to AyodhyaBagar (Budameru Bridge) (Reach – 1) | 950.00 | 0.00 | 0 | కొన్ని సాంకేతిక కారణాల వలన పని ప్రారంభించబడలేదు. ఈ రూ. 950.00 లక్షలకు ప్రత్యామ్నాయ పనులు ప్రతిపాదించడ మైనది. |
| 2 | Construction of Bridge connecting to Madhya Katta (Budamerukatta) to Madhura Nagar on Eluru Canal | 500.00 | 0.00 | 500.00 | పలుమార్లు టెండర్లు పిలిచిననూ కాంట్రాక్టర్లు కానీ సంస్థలు కానీ పాల్గొనలేదు. |
| 3 | Construction of CC Drains and Re-grading the existing Drains in NSC Bose Nagar (Kandrika) area in 64th Division | 150.00 | 34.93 | 0 | కొంత మేరకు పనులు పూర్తి కాబడినవి. మిగిలిన పని జరుగు చున్నది. |
| 4 | Construction of CC Drains and Re-grading the existing drains in LBS Nagar and Patel Nagar in 62nd Division | 150.00 | 65.15 | 0 | కొంత మేరకు పనులు పూర్తి కాబడినవి. మిగిలిన పని జరుగు చున్నది. |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 5 | Construction of CC Drains in Santhi Nagar area in 61st Division. | 80.00 | 65.53 | 14.47 | పని పూర్తి కాబడినది. |
| 6 | Construction of CC Drains in Nandamuri Nagar Area in 58th Division. | 120.00 | 0.00 | 120.00 | స్థల వివాదముల కారణముగా పని ప్రారంభించబడలేదు. రద్దు చేయుటకు ప్రతిపాదించడమైనది. |
| | **Total amount** | **1950.00** | **165.61** | **634.47** | |

విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ తన కౌన్సిల్ తీర్మానం నెం.540, Dt.31.01.2023 నందు, G.O.Rt.No.327 ప్రకారం ఆమోదించబడిన పనుల స్థానములో రూ.950.00 లక్షలతో 5 పనుల ఆమోదం కోసం ప్రభుత్వాన్ని అభ్యర్థించాలని తీర్మానం చేయడమైనది. ఈ క్రింద తెలిపిన 5 పనుల ద్వారా “రాజ రాజేశ్వరి పేట నుండి అయోధ్య నగర్ (బుడమేరు బ్రిడ్జ్), రీచ్-1 వరకు బుడమేరు కెనాల్ బండ్ పునరుద్ధరణ చేపట్టుటకు ఈ క్రింది టేబుల్-III నందు చూపడమైనది.

**TABLE – III:**

| *Sl. No* | *Original Name of work sanctioned earlier and now submitted for cancellation* | *Estimate Amount (Rs. In Lakhs)* | *Sl. No.* | *Alternative Name of work proposed for approval* | *Estimate Amount (Rs. In Lakhs)* |
|---|---|---|---|---|---|
| 1 | Rejuvenation of Budameru Canal Bund from Rajarajeswaripet to Ayodhya Nagar (Budameru Bridge) (Reach – 1) Sanctioned vide G.O.Rt.No.327, MA & UD (Budget) Department, Dated 23.07.2020. | 950.00 | 1 | Construction of RCC Drains & Culverts left over in Storm Water Drain Projects (L&T) at various places of Rajiv Nagar Katta Road in 63rd Division | 317.28 |
| | | | 2 | Construction of RCC Drains & Culverts left over in storm water drain projects (L&T) at Carmel Nagar & Shirdi Sai Nagar at 1st Division | 244.59 |
| | | | 3 | Construction of RCC Drain & Culverts left over in Storm Water Drain Projects (L&T) at Radha Nagar & Kandrika in 63rd& 64th Divisions. | 255.82 |
| | | | 4 | Construction of BOX Culvert at Gunadala Railway Gate at 1st Division | 81.45 |
| | | | 5 | Construction of RCC Drain from Payakapuram Pond to Disneyland Road (Master Plan Road) Major Outfall drain in 61st Division | 50.86 |
| 2 | Construction of Bridge connecting to Madhya Katta (Budamerukatta) to Madhura Nagar on Eluru Canal | 500.00 | 6 | Construction of Bridge connecting to Madhya Katta (Budamerukatta) to Madhura Nagar on Eluru Canal | 634.47 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 3 | Construction of CC Drains and Re-grading the existing Drains in NSC Bose Nagar (Kandrika) area in 64th Division | 150.00 | 7 | Construction of CC Drains and Re-grading the existing Drains in NSC Bose Nagar (Kandrika) area in 64th Division | 150.00 |
| 4 | Construction of CC Drains and Re-grading the existing drains in LBS Nagar and Patel Nagar in 62nd Division | 150.00 | 8 | Construction of CC Drains and Re-grading the existing drains in LBS Nagar and Patel Nagar in 62nd Division | 150.00 |
| 5 | Construction of CC Drains in Santhi Nagar area in 61st Division. | 80.00 | 9 | Construction of CC Drains in Santhi Nagar area in 61st Division. | 65.53 |
| 6 | Construction of CC Drains in Nandamuri Nagar Area in 58th Division | 120.00 | | Proposed for cancellation due to site issues. | - |
| | **Total amount** | **1,950.00** | | | **1,950.00** |

పై తెలిపిన వివరముల దృష్ట్యా, మరియు పలుమార్లు టెండర్లు పిలిచిననూ కాంట్రాక్టర్లు కానీ సంస్థలు రాని కారణముగా, ఏలూరు కెనాల్ పై మధ్య కట్ట మరియు మధురా నగర్ ను కలుపుతూ బుడమేరుకు అనుసంధానించు బ్రిడ్జి నిర్మాణపు అంచనాలను సవరించాలని ప్రతిపాదించడమైనది. ఈ అంచనాలు టేబుల్-III, Sl.No.2 నందు చూపించినట్లుగా రూ.500.00 లక్షల నుండి రూ.634.47 లక్షలకు పెరిగిన దృష్ట్యా, టేబుల్-III నందు మిగిలిన పనుల ద్వారా లభించు మిగులు నిధుల ద్వారా Sl.No.6 పనిని రద్దు చేయడం ద్వారా ఆమోదింప చేసుకొనవచ్చును.

కావున, పైన తెలిపిన విధముగా ఏలూరు కెనాల్ పై మధ్య కట్ట మరియు మధురా నగర్ ను కలుపుతూ బుడమేరుకు అనుసంధానించు బ్రిడ్జి నిర్మాణం కొరకు సవరించిన అంచనాలు రూ.634.47 లక్షలు పరిపాలనా అనుమతి కొరకు రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించుటకు తయారు చేసిన ప్రియాంబుల్ కౌన్సిల్ వారి ముందు వుంచడమైనది.

(Rc.E11-101083/2023)

55/55- విజయవాడ నగరపాలక సంస్థ నందు 2018-19 మరియు 2019-20 SCSP వర్కులకు సంబంధించి పెండింగ్ బిల్లులను విజయవాడ నగరపాలక సంస్థ యొక్క సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు కమీషనర్ అండ్ డైరెక్టర్ అఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు C.No.3195855/2021/01, తేది.16-07-2021 నందు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. అందుపై విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 2018-19 మరియు 2019-20 SCSP పెండింగ్ బిల్లులను సాధారణ నిధుల నుండి చెల్లించుటకు కౌన్సిల్ నందు C.R.No.MC/2021-2022/440, dt.30-09-2021 ద్వారా ఆమోదించబడినది.

12వ డివిజన్ లోని NSM స్కూల్ వెనుక వైపు గల అవుట్ ఫాల్ డ్రైన్ పైన RCC ఫ్రీ కాస్ట్ శ్లాబ్ లు వేయు పనికి 1st అండ్ పార్ట్ బిల్ CFMS ఫండ్స్ ద్వారా SC-SP నిధుల నుండి Rs.11,21,483/- పేమెంట్ జరిగినది. పని పూర్తి అయిన తర్వాత 2వ మరియు ఫైనల్ బిల్ Rs.61,766/- తయారు చేసి PAO ఆఫీసు వారికి పంపటమైనది. కానీ SCSP నిధులు లేనందున 2వ మరియు ఫైనల్ బిల్ కాంట్రాక్టర్ కు చెల్లింపు జరగలేదు. "12వ డివిజన్ లోని NSM స్కూల్ వెనుక వైపు గల అవుట్ ఫాల్ డ్రైన్ పైన RCC ఫ్రీ కాస్ట్ శ్లాబ్ లు వేయుట" పనికి సంబంధిత ఫైల్ PAO

ఆఫీసు నందు ఉండుట వలన ఈ పనిని జనరల్ ఫండ్ నుండి పేమెంట్ ఇచ్చుటకు ఇంతకు ముందు కౌన్సిల్ నందు ఆమోదము పొందిన C.R.No.MC/2021-2022/440, dt.30-09-2021 నందు జతపరచలేదు.

కావున పై పనికి సంబంధిచిన 2వ మరియు ఫైనల్ బిల్ Rs.61,766/- సాధారణ నిధుల నుండి ఇచ్చుటకు కౌన్సిల్ వారి ముందు ఆమోదము కొరకు ఉంచడమైనది.

(Rc.EE-3/103173/2017)

56/56- విజయవాడ నగరపాలక సంస్థ నందు పని చేయుచున్న సిబ్బందిలో స్వంత నివాస స్థలము లేనివారికి స్వంత నివాస స్థలము ఏర్పాటు చేయుటకు మరియు విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యోగులకు లాభాపేక్ష లేని ప్రాతిపదికన స్థలములను కేటాయించుటకు గాను గుణదల లోని ఆర్.ఎస్.నెం.71/1A,2,3,4,5; 73/1(P),6; 74/2,3; 82/1A,1B,2; 83/1,2,3; 93/1,2; 94/1A,1B(P),1D,2; మొత్తము ఎకర 56.63 సెంట్లు భూమిని కొనుగోలు చేయుట జరిగినది. సదరు భూమిని అప్పటి ఉడా ఆధారిటీ వారిచే ఆమోదించబడిన లేఅవుట్ నెంబరు:21/2009 ప్రకారము 120 చ.గ, 180 చ.గ మరియు 240 చ.గ.లు గా మొత్తం 711 ప్లాట్లు 3 కేటగిరీలుగా విభజించటమైనది. సదరు గుణదల ఎంప్లాయీస్ లేఅవుట్ కాలనీ అభివృద్ధికి (రోడ్లు, డ్రైన్లు, వీధి లైట్లు, మంచినీటి సదుపాయములు పార్కులు అభివృద్ధి పనులకు) అంచనా వేయబడిన ఖరీదును ప్లాట్ల కొరకు దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు గౌరవ కౌన్సిల్ తీర్మానము ప్రకారము నిర్ణయించిన రేట్ల ప్రకారము ఉద్యోగుల నుండి వసూలు చేసి వారికి ఎలాట్ మెంట్ అయిన ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయటమైనది. అట్లు చేయగా మొత్తం 711 ప్లాట్లలో 641 ప్లాట్లను కేటాయించడమైనది. మిగిలిన 70 ప్లాట్లు ఈ క్రింది తెలిపిన విధముగా ఎవరికీ కేటాయించకుండా కలవు.

1. 120 చ.గ (100 చ. మీటర్ల ప్లాట్లు) 39
2. 180 చ.గ (150 చ. మీటర్ల ప్లాట్లు) 10
3. 240 చ.గ (200 చ. మీటర్ల ప్లాట్లు) 21

--------

మొత్తం = 70

---------

పై తెలిపిన ఖాళీ ప్లాట్ల కేటాయింపు కొరకు విజయవాడ నగరపాలక సంస్థ నందు వివిధ కేటగిరీలలో పని చేయుచున్న 886 ఉద్యోగులు కేటాయింపు కొరకు దరిమిలా దరఖాస్తు చేసుకొనియున్నారు.

సదరు గుణదల ఎంప్లాయీస్ లేఅవుట్ కాలనీ నందు ప్లాట్లు కేటాయింపు పొందిన ఉద్యోగస్తులు మౌలిక సదుపాయములు అనగా రోడ్లు, డ్రైన్లు, వీధిలైట్లు, మంచినీటి సదుపాయములు పార్కులు మొదలైన సదుపాయములు కల్పించవలసినదిగా కోరియున్నారు. అందుపై విజయవాడ నగరపాలక సంస్థ పలు మార్లు గుణదల ఎంప్లాయీస్ లేఅవుట్ కాలనీ అసోసియేషన్ వారితో సంప్రదింపులు జరిపియున్నారు.

సదరు గుణదల ఎంప్లాయీస్ లేఅవుట్ కాలనీ నందు మౌలిక సదుపాయములు కల్పించుటకు గాను సదరు లేఅవుట్ నందు గల ఖాళీ ప్లాటుల నందు నివాసమునకు ఉపయోగపడు ప్లాటులను మరియు ప్రజోపయోగమునకు ఉపయోగపడు ప్లాటులను క్రింది విధముగా గుర్తించటమైనది.

**నివాసమునకు ఉపయోగపడు ప్లాటు నెంబర్ మరియు విస్తీర్ణము**

| *వరుస సంఖ్య* | *నివాసమునకు ఉపయోగపడు ప్లాటు నెంబర్లు* | *ప్లాటు విస్తీర్ణము (చ.గ.)* | *ప్లాట్ల సంఖ్య* |
|---|---|---|---|
| 1 | 55,125,161,172,181,184,194,195, 210,228,256,257,260. | 120 | 13 |
| 2 | 7,15,16,17,18. | 180 | 5 |
| 3 | 23,88,114,189,209,225,246,248, 249,269,290,324,341,355,376. | 240 | 15 |
| | మొత్తం ప్లాట్లు | | 33 |

**ప్రజోపయోగమునకు ఉపయోగపడు ప్లాటు నెంబరు మరియు విస్తీర్ణము**

| వరుస సంఖ్య | స్వభావము | ప్లాట్ల సంఖ్య | ప్లాటు ఒక్కొంటికి విస్తీర్ణం (చ.గ) | ప్లాటు నెంబర్ | ప్లాటు విస్తీర్ణం (చ.గ) |
|---|---|---|---|---|---|
| *1* | *2* | *3* | *4* | *5* | *6* |
| 1 | D.P.Station | 1 | 240 | 421 | 828.31 |
| 2 | Shopping Complex | 4 | 180 | 19 to 22 | 720 |
| 3 | School | 8 | 120 | 261 to 268 | 1055.26 |
| 4 | Water Supply Reservoir | 13 | 120 | 240 to 252 | 1710.66 |
| 5 | UPHC | 1 | 180 | 13 | 685.49 |
| 6 | Rythu Bazar | 0 | Making in LP at Market site | | |
| 7 | Gym | 1 | 240 | 299 | 240 |
| 8 | Sanitary Office | 1 | 240 | 289 | 202.96 |
| 9 | Commercial Purpose | 3 | 240 | 120,409 & 410 | 1480.11 |
| 10 | Community Hall | 5 | 120 | 235 to 239 | 711.2 |
| | Total | 37 | | | |

కనుక గుణదల ఎంప్లాయీస్ లేఅవుట్ కాలనీ నందు మౌలిక సదుపాయములు కల్పించుటకు పై పట్టిక నందు తెలిపిన విధముగా నివాసమునకు ఉపయోగపడు 33 ప్లాట్లను ప్రభుత్వము యొక్క అనుమతులకు లోబడి బహిరంగ వేలము వేయుటకు మరియు 37 ప్లాట్లను ప్రజోపయోగమునకు ఉపయోగించుకొను విషయమై తగు నిర్ణయము తీసుకొనుటకు గాను గౌరవ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్. సి. జి9-13312/1995)

57/57- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఆటోనగర్ సేవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ నందు ఆంధ్రప్రదేశ్ కాపిటల్ రీజినల్ డెవలప్మెంట్ అథారిటీస్ మరియు డిశ్చార్జ్ వారిచే సేకరించబడే సెప్టిక్ ట్యాంక్ నీటిని (నెలకు 10 నుండి 15 ట్యాంకులు) విడుదల చేసేందుకు మరియు వాటికి వర్తించే ఛార్జీలను కార్పోరేషన్ వారికి చెల్లించు విధముగా M/s. లౌకికా ఎంటర్ప్రైజెస్, పామర్రు ప్రొప్రైటర్ శ్రీ P.G.S. మణికంఠ వారు అనుమతి కోరినారు.

సదరు ప్లాంట్ నందు ఒక కిలో లీటర్ నీటిని శుద్ధి చేయుటకు (ప్లాంట్మెంటినేన్స్, శాలరీస్, కెమికల్స్, పవర్ ఛార్జెస్ మొదలగున్నవి) అగు మొత్తము ఖర్చు - రూ.3.50 పై మాత్రమే.

దీనిపై M/s. లౌకిక ఎంటర్ప్రైజెస్, పామర్రు వారికి రామలింగేశ్వర నగర్ డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ నందు 2000 Lts సెప్టిక్ ట్యాంక్ నీటిని విడుదల చేయడానికి ఒక్కో ట్యాంకర్‌కు రూ:200/-లను విజయవాడ నగరపాలక సంస్థ వారికి చలానా రూపంలో ముందుగానే చెల్లించలవలసి ఉన్నది. దీనివలన విజయవాడ నగరపాలక సంస్థ వారికి నెలకు రూ:2000/- వరకు ఆదాయం వచ్చును. కనుక M/s. లౌకిక ఎంటర్ప్రైజెస్ వారికి అనుమతి కొరకు తయారు చేసిన ప్రియంబుల్ ను కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(ఆర్.సి. E3-106933/2023)

58/58- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలోని 44 డివిజన్ పర్యటన లో గౌరవ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు మరియు గౌరవ మేయర్ గారు సితార జంక్షన్ నందు ఇండోర్ స్టేడియంనకు షాపింగ్ కాంప్లెక్స్ సెల్లార్ (G+1) నిర్మించుటకు అంచనాలు తయారు చేయవలసినదిగా ఉన్నతాధికారులను ఆదేశించినారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు SSR 2022-23 రేట్ల ప్రకారము తయారు చేయగా రూ.18,00,00,000/- (పద్దెనిమిది కోట్లు) వచ్చియున్నది.

| Sl.No | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | 44 డివిజన్ నందు గల సితార జంక్షన్ నందు ఇండోర్ స్టేడియంనకు షాపింగ్ కాంప్లెక్స్ సెల్లార్ (G+1) నిర్మించుట గురించి.<br>సెల్లార్ వైశాల్యం – 24000 Sqft<br>మొత్తం 20 షాపులు (27,000 Sqft)<br>ఒక షాపు వైశాల్యం – 1350 Sqft | 1800.00 |
| | **మొత్తము** | **1800.00** |

అంచనా విలువ రూ.18,00,00,000/- (పద్దెనిమిది కోట్లు) విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు గాను కౌన్సిల్ వారికి వ్రాసిన ప్రియాంబులు ఆమోదమునకు మరియు సదరు షాపులను గుడ్ విల్ ఆక్షన్ ద్వారా ముందుగా కేటాయించుటకు, అందు నిమిత్తము వచ్చిన నగదును బిల్డింగ్ నిర్మాణము కొరకు ఖర్చు చేయుటకు గౌరవ కౌన్సిల్ వారిని కోరడమైనది.

(Rc.E6-106895/2023)

59/59- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలోని 45 డివిజన్ పర్యటన లో గౌరవ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు మరియు గౌరవ మేయర్ గారు సితార జంక్షన్ నందుషాపింగ్ కాంప్లెక్స్ (సెల్లార్+G+1) నిర్మించుటకు అంచనాలు తయారు చేయవలసినదిగా ఉన్నతాధికారులను ఆదేశించినారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు SSR 2022-23 రేట్ల ప్రకారము తయారు చేయగా రూ.7,00,00,000/- (ఏడు కోట్లు) వచ్చియున్నది.

| Sl.No | Name of the work | Estimate Amount in Lakhs |
|---|---|---|
| 1 | 45 డివిజన్ నందు గల సితార జంక్షన్ నందు షాపింగ్ కాంప్లెక్స్ (సెల్లార్+G+1) నిర్మించుట గురించి.<br>సెల్లార్ వైశాల్యం – 6450Sqft<br>మొత్తం 10 షాపులు (7600 Sqft)<br>ఒక షాపు వైశాల్యం – 760Sqft | 700.00 |
| | **మొత్తము** | **700.00** |

అంచనా విలువ రూ.7,00,00,000/- (ఏడు కోట్లు) విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులు నుండి ఖర్చు చేయుటకు గాను కౌన్సిల్ వారికి వ్రాసిన ప్రియాంబులు ఆమోదమునకు మరియు సదరు షాపులను గుడ్ విల్ ఆక్షన్ ద్వారా ముందుగా కేటాయించుటకు, అందు నిమిత్తము వచ్చిన నగదును బిల్డింగ్ నిర్మాణము కొరకు ఖర్చు చేయుటకు గౌరవ కౌన్సిల్ వారిని కోరడమైనది. (Rc.E6-106896/2023)

60/60- విజయవాడ నగరపాలక సంస్థ పశ్చిమ నియోజక వర్గం, వర్క్స్ డివిజన్-I నందు గల భవానీపురం, HB కాలనీ, RTC వర్క్ షాప్ హాస్పటల్, చెరువు సెంటర్, ఆల్ఫా హోటల్, RCM చర్చి, పార్ధసారధి మరియు పాత MIG ట్యాంక్ ప్రాంతాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి ట్రంక్ లైన్లు పూర్తిగా పూడుకుపోవుట వలన తరచుగా చాలా ప్రాంతాలలో మ్యాన్ హోల్స్ పొంగిపోవుట జరుగుచున్నది. పైపు లైనులో ఉన్న మట్టి పేరుకుపోవుట, గట్టిపడుట వలన విజయవాడ నగరపాలక సంస్థ వద్ద ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్వహణ మెషినరీలతో ఎంత ప్రయత్నించినా సమస్య పరిష్కరించుట వీలుపడుట లేదు. దీనివలన స్థానిక ప్రజలకు అసౌకర్యంగా ఉండి, ప్రజారోగ్యమునకు ఇబ్బందికరంగా ఉన్నది.

అండర్ గ్రౌండ్ డ్రైనేజి ట్రంక్ లైన్లు మరియు సబ్ లైన్లు నందు పూడిక తొలగించవలసిన అవశ్యకత దృష్ట్యా ఈ క్రింది తెలిపిన పనులకు గాను మార్కెట్ రేట్లను అనుసరించి రూ.62.90 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| *Sl. No.* | *Name of the Work* | *Estimate Amount (Rs. In Lakhs)* |
|---|---|---|
| 1. | Cleaning of Sever Trunk Mains of 300mm dia to 900mm dia, UGD manholes at Bhavanipuram, HB colony, RTC Work Shop Hospital, Cheruvu center, AlfaHotel, RCM Church, Pardhasaradhi and Old Mig Tank areas in works division I.<br>(10.82 KMs) | 62.90 |
| | **Total =** | **62.90** |

కావున పైన తెలుపబడిన పనులకు అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదము కొరకు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజి ట్రంక్ శుభ్రపరుచుటకు టెండర్ ద్వారా ప్రైవేటు కాంట్రాక్ట్ ఏజెన్సీ వారికి అప్పగించుటకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది. (Rc.E6-106901/2023)

61/61- విజయవాడ నగరపాలక సంస్థ సెంట్రల్ నియోజక వర్గం, వర్క్స్ డివిజన్-II నందు గల అయోధ్యానగర్, ముత్యాలంపాడు, దుర్గాపురం మరియు మాచవరం ప్రాంతాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి ట్రంక్ లైన్లు పూర్తిగా పూడుకుపోవుట వలన తరచుగా చాలా ప్రాంతాలలో మ్యాన్ హోల్స్ పొంగిపోవుట జరుగుచున్నది. పైపు లైనులో ఉన్న మట్టి పేరుకుపోవుట, గట్టిపడుట వలన విజయవాడ నగరపాలక సంస్థ వద్ద ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్వహణ మెషినరీలతో ఎంత ప్రయత్నించినా సమస్య పరిష్కరించుట వీలుపడుట లేదు. దీనివలన స్థానిక ప్రజలకు అసౌకర్యంగా ఉండి, ప్రజారోగ్యమునకు ఇబ్బందికరంగా ఉన్నది.

గతములో సూర్యారావు పేట, సత్యనారాయణపురం, బావాజీపేట, గాంధీ నగర్ ప్రాంతాలలో సుమారు 4.30 కే.ఎం. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ట్రంక్ లైన్ నందు పూడిక తీయుటకు కౌన్సిల్ తీర్మానం నెం. MC/2022-2023/379, dt.31.01.2023 నందు రూ.77.22 లక్షలు మంజూరు చేసియున్నారు. సదరు పని జరుగుచున్నది.

పై పనికి అదనముగా మరియొక్క 11.58 కి.మీ. అండర్ గ్రౌండ్ డ్రైనేజి ట్రంక్ లైన్ల నందు పూడిక తొలగించవలసిన అవశ్యకత దృష్ట్యా ఈ క్రింది తెలిపిన పనులకు గాను మార్కెట్ రేట్లను అనుసరించి రూ.65.04 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| *Sl. No.* | *Name of the Work* | *Estimate Amount (Rs. In Lakhs)* |
|---|---|---|
| 1. | Desilting of sewer pipe line for 9"(225mm) dia to 36" (900mm) dia using high capacity suction cum jetting desilting sewer machine, rotometic sewer croc, smart Truck sewer cleaning machine in Ayodhyanagar, Muthyalampadu, Durgapuram & Machavaram areas in Work Division-II. | 65.04 |

కావున పైన తెలుపబడిన పనులకు అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదము కొరకు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజి ట్రంక్ శుభ్రపరుచుటకు టెండర్ ద్వారా ప్రేవేటు కాంట్రాక్ట్ ఏజెన్సీ వారికి అప్పగించుటకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది. (Rc.E11-106902/2023)

62/62- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పురపాలక సంచాలకులు వారి ఉత్తర్వులు నెం.1175034/2020/Q2, తేది:31-10-2022 ద్వారా 2021-2022 సంవత్సరానికి 15వ ఆర్థిక సంఘు నిధుల క్రింద తాగునీటి సరఫరా, ఘున వ్యర్థ పదార్థాల నిర్వహణ మరియు పారిశుద్ధ్యానికి సంబంధించి రూ.63.00 కోట్లను మునిసిపల్ కార్పోరేషన్, విజయవాడకు టైడ్ గ్రాంట్‌గా ట్రేజరీ పద్దుల క్రింద మంజూరు చేసియున్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారి ఉత్తర్వులు జి.ఓ.యమ్ఎస్.నెం.78, తేది: 14.06.2022 ఆఫ్ యం.ఎ & యు.డి (యు.బి.ఎస్) ప్రకారం రాష్ట్రంలోని అన్ని ULB లకు 15వ ఆర్థిక సంఘుం కింద 2021-22 నుండి 2025-26 సంవత్సరాలకు సంబంధించి వార్షిక అభివృద్ధి ప్రణాళికలను తయారుచేసి కౌన్సిల్ తీర్మానం మరియు సాంకేతిక కార్యవర్గ ఆమోదాలతో ఇంజనీర్-ఇన్-చీఫ్ (పబ్లిక్ హెల్త్)కి పరిశీలన మరియు సిఫార్సుల కోసం అపై E-in-C (PH) స్క్రూటినైజ్ చేయబడిన ADPలను కమిషనర్ & డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కి నిర్దిష్ట సిఫార్సులతో పాటు ఆమోదం కోసం ప్రభుత్వం మార్గదర్శకాలు మరియు ఉత్తర్వులు జారీ చేసింది.

సదరు ప్రభుత్వం వారి ఉత్తర్వుల ప్రకారం, తేది:28-03-2022న 2021-2022 సంవత్సరానికి 15వ ఆర్థిక సంఘు నిధుల క్రింద తాగునీటి సరఫరా, ఘున వ్యర్థ పదార్థాల నిర్వహణ మరియు పారిశుద్ధ్యానికి ఉపయోగించుట కొరకు విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్, MA&UD శాఖ మరియు MoHUA, GoI త్రైపాక్షిక అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. దీనికి అనుగుణముగా C&DMA ఆఫీస్ ప్రోసీడింగ్స్ నెం.456142/2021/Q2-1, Dt.27-01-2023 రూ.51.00 కోట్లను మంజూరుచేసి మిగిలిన రూ.12.00 కోట్లకు తాగునీటి సరఫరా, ఘున వ్యర్థ పదార్థాల నిర్వహణ మరియు

పారిశుద్ధ్యానికి వార్షిక అభివృద్ధి ప్రణాళికలను తయారుచేసి సమర్పించవలసినదిగా కమీషనర్, విజయవాడ నగరపాలక సంస్థ వారికి ఆదేశించినారు.

పై ఆదేశముల ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ మరియు పారిశుద్ధ్య ప్రయోజనములకు అనుగుణముగా క్రింద తెలిపిన విధముగా వార్షిక అభివృద్ధి ప్రణాళికలు (ADPs) తయారు చేయబడినవి.

| ***Sl. No.*** | ***DESCRIPTION*** | ***Amount (Rs. in Lakhs)*** |
|---|---|---|
| PART - A | SOLID WASTE MANAGEMENT | |
| 1 | Supply, delivery, Installation, and commissioning of 6 Nos. of Portable /Mobile Compactors to VMC with 3 Nos. of Hook loader vehicles. | 420.00 |
| 2 | Rejuvenation of existing Dumpsite in Ajit Singh Nagar, by providing Greenery & Pathways in Reach-1. | 98.00 |
| 3 | Rejuvenation of existing Dumpsite in Ajit Singh Nagar, by providing Greenery & Pathways in Reach-2. | 97.00 |
| 4 | Rejuvenation of existing Dumpsite in Ajit Singh Nagar, by providing Greenery & Pathways in Reach-3. | 125.00 |
| 5 | Rejuvenation of existing Dumpsite in Ajit Singh Nagar, by providing Greenery, Internal roads & Pathways in Reach-4. | 70.00 |
| 6 | Rejuvenation of existing Dumpsite in Ajit Singh Nagar, by providing Greenery, Internal roads & Pathways in Reach-5. | 74.00 |
| 7 | Providing Infrastructure & Pathways to Informative Solid Waste Management Knowledge Centre. | 100.00 |
| | Sub Total (A) | 984.00 |
| PART - B | SANITATION | |
| 1 | Supply & delivery of 3 Nos. of 8KL Capacity Suction cum Jetting Machine. | 216.00 |
| | Sub Total (B) | 216.00 |
| | **TOTAL (A+B)** | **1200.00** |

పైన పేర్కొనబడిన అంచనాలను కమీషనర్ & డైరెక్టర్ అఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆంధ్రప్రదేశ్ వారికి ఇంజనీర్–ఇన్–చీఫ్ (ప్రజారోగ్య శాఖ) వారి ద్వారా సమర్పించవలసియున్నది.

కావున విజయవాడ నగరంలో 15వ ఆర్థిక సంఘు నిధులతో పైన పేర్కొనబడిన వార్షిక అభివృద్ధి ప్రణాళికలు (ADPs) కొరకు తయారు చేయబడిన అంచనాలు రూ.1200.00 లక్షలు ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ మరియు పారిశుద్ధ్య ప్రయోజనముల రీత్యా సదరు అంచనాలను కమీషనర్ & డైరెక్టర్ అఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, గోరంట్ల, వారికి తెలియజేయుటకు గాను వ్రాసిన ప్రియాంబుల్ కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

(ఆర్.సి. సిఇ-112713/2021)

63/63- విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ జనాభా 12.41 లక్షలు మరియు రోజువారీ నీటి సరఫరా 187.00MLD నగరములో 56 Sq.Km వైశాల్యము నందు Sewer నెట్ వర్క్ కలదు. అందు 822.89Km Sewer Net work కలదు. మరియు Sewage Pumping main - 35.50Km, 37Nos. Sewage పంపింగ్ స్టేషన్లు కలవు. 27934 మ్యాన్ హోల్స్ కలవు. రోజుకు 150MLD మురుగు ఉత్పత్తి అగుచున్నది.

నగరములో ప్రస్తుతము ఉన్న Sewerage ఛార్జీలు ఈ క్రింది తెలిపిన విధముగా ఉన్నవి.

| Sl.No | Connection Details | Present Monthly Tariff |
|---|---|---|
| I | **Sewerage Tariff** | |
| | A)BPL Category: Residential where Half-Yearly Property tax is upto Rs.175/- | Rs.32/- Per Water Closet |
| | B) Residential where Half-yearly Property tax is above Rs.176/- | Rs.48/- Per Water Closet |
| | C) Non-Residential | Rs.80/-Per Water Closet |
| II | **NEW CONNECTION CHARGES** | |
| | A)Residential where Half-yearly Property tax is up to Rs.300/- | Rs.1000/-per 1WC and additional 1 WC Rs.1000/- |
| | B) Residential where Half-yearly Property tax is above Rs.301/- | Rs.2500/-per 1WC and additional 1 WC-Rs.1250/- |
| | C) Shops, Restaurants and Hospitals | Rs.8000/- per 1WC and additional 1 WC-Rs.8000/- |
| | D) Corporate offices, Hostels, Kalyana Mandapams, Cinema Theaters, Educational Institutions and other Commercial Establishments. | Rs.10000/-per 1WC and additional 1WC-Rs.8000/- |
| | E) Factories, Pharma Companies etc. | Rs.20000/-per 1WC and additional 1WC-Rs.20000/- |
| | F) Road Restoration Charges | Rs.2500/- |
| | G) Supervising Charges | Rs.300/- |

నగరములో 101159 UGD కనెక్షన్లు కలవు. ఇంకనూ 106796 కనెక్షన్లు తీసుకోవలసి ఉన్నది. ఎక్కువ మంది Sewerage కనెక్షన్లు తీసుకొనుటకు ముందుకు రానందున, ప్రస్తుతము అమలు చేయుచున్నSewerage ఛార్జీలు ఒకేసారి చెల్లించుటకు బదులు Sewerage నెలవారీ ఛార్జీలతో పాటుగా ఈ క్రింది విధముగా మూడు సంవత్సరములలో చెల్లించుటకు ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

| Below Rs.300/- Property Tax | | Above Rs.300/- Property Tax | |
|---|---|---|---|
| 1 Water Closet | Rs.1000/- | 1 Water Closet | Rs.2500/- |
| Supervising Charges | Rs. 300/- | Supervising Charges | Rs. 300/- |
| Rs.1300/36 = Rs.37 / month | | Rs.2800/36 = Rs.78 / month | |

(Rc.SE-106785/2023)

64/64- విజయవాడ తూర్పు నియోజక వర్గం, వర్క్స్ డివిజన్-III నందు గల పటమట, పటమటలంక, మరియు అయ్యప్ప నగర్ ప్రాంతాలలో గల అండర్ గ్రౌండ్ డ్రైనేజి ట్రంక్ లైను పూర్తిగా పూడుకుపోవుట వలన తరచుగా చాలా ప్రాంతాలలో మ్యాన్ హోల్స్ పొంగిపోవుట జరుగుచున్నది. పైపు లైనులో ఉన్న మట్టి పేరుకుపోయి, గట్టిపడుట వలన విజయవాడ నగరపాలక సంస్థ వద్ద ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్వహణ మెషినరీలతో ఎంత ప్రయత్నించినా సమస్య పరిష్కరించుట వీలుపడుట లేదు. దీనివలన స్థానిక ప్రజలకు అసౌకర్యంగా ఉండి, ప్రజారోగ్యమునకు ఇబ్బందికరంగా ఉన్నది.

అండర్ గ్రౌండ్ డ్రైనేజి ట్రంక్ లైను నందు పూడిక తొలగించవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను మార్కెట్ రేట్లను అనుసరించి రూ.89.65 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| S. No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1. | Cleaning of Sewer Trunk mains and Manholes in Patamata, Patamata Lanka and Ayyappa Nagar Areas of 9,11,12,13 and 14th divisions in Works Division-III area. | 89.65 |

పైన తెలుపబడిన పనిని వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు కొరకు మరియు సదరు అండర్ గ్రౌండ్ డ్రైనేజి ట్రంక్ లైను శుభ్రపరుచుటకు టెండర్ ద్వారా ప్రైవేటు కాంట్రాక్ట్ ఏజెన్సీ వారికి అప్పగించుటకు కౌన్సిలు వారి అనుమతి కోరడమైనది.
(Rc.No.EE3-106575/2023)

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(కె) ననుసరించి 31వ డివిజన్ కార్పోరేటర్ శ్రీమతి పెనుమత్స శిరీష గారి ప్రతిపాదనపై స్థాయీ సంఘ సభ్యులైన 1) శ్రీ యరడ్ల ఆంజనేయ రెడ్డి, 2) శ్రీమతి కుక్కల అనిత, 3) శ్రీ వియ్యపు అమర్ నాథ్ & 4) శ్రీమతి ఉమ్మడి రమాదేవి గార్లచే ప్రవేశపెట్టబడిన అంశము:**

65/65- 31వ డివిజన్ ముత్యాలంపాడు నందు గత కొంత కాలంగా ప్రజలు అనేక మార్లు నూతన కమ్యూనిటీ హాలు కొరకు విన్నపములు చేయుచున్నారు. గడప గడప కార్యక్రమంలో సదరు విషయం కొరకు Central M.L.A గారి దృష్టికి కూడా తీసుకురావడం జరిగినది.

పై తెలిపిన విషయం ప్రకారం 31వ డివిజన్ నందు ఎక్కువగా మధ్యతరగతి, దిగువ తరగతి ప్రజలు నివసిస్తూ ఉంటారు. వారు ఏదైనా పెళ్ళిళ్ళు, ఫంక్షన్లు మరియు ఇతర చిన్న చిన్న కార్యక్రమముల కొరకు పెద్ద మొత్తములో ఖర్చు చేయలేరు. కావున ముత్యాలంపాడు నందు నూతన కమ్యూనిటీ హాలు నిర్మాణము కొరకు స్థానిక ప్రజలు కొందరు సదరు నిర్మాణము చేయుట కొరకు ఆర్థిక సహాయం చేయుటకు స్పందించి సానుకూలంగా ఉండి ఉన్నందున మీరు సదరు ప్రదేశమైన ముత్యాలంపాడు మెహర్ బాబా గుడి ప్రక్కన కాలువగట్టు ప్రదేశమును పరిశీలించి అనుమతులను ఇప్పించవలసినదిగా 31వ డివిజన్ ప్రజల తరపున తమరిని నేను అభ్యర్థిస్తున్నాను.

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(కె) ననుసరించి 27వ డివిజన్ కార్పోరేటర్ శ్రీమతి కొండాయగుంట మల్లీశ్వరి గారి ప్రతిపాదనపై స్థాయీ సంఘ సభ్యులైన 1) శ్రీమతి బాలసాని మణిమ్మ, 2) శ్రీ చింతల సాంబశివ రావు, 3) శ్రీ వియ్యపు అమర్ నాథ్ & 4) శ్రీమతి ఉమ్మడి రమాదేవి గార్లచే ప్రవేశపెట్టబడిన అంశము:**

66/66- 27వ డివిజన్ లో మాజీ కార్పోరేటర్ కీ.శే. శ్రీ బొప్పన రాఘవేంద్ర రావు గారు గత 60 సం.లుగా డివిజన్ కు ఎనలేని సేవలు అందించియున్నారు. వారి కుటుంబ సభ్యుల కోరిక మేరకు వారి స్వంత ఖర్చులతో సాంబమూర్తి రోడ్, గులాబితోట, RTC బస్ స్టాండ్ ప్రక్కన శ్రీ రాఘవేంద్ర రావు గారి విగ్రహ ఏర్పాటుకు స్థలం మంజూరు కొరకు ప్రతిపాదించుచున్నాను.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(కె) ననుసరించి విజయవాడ సెంట్రల్ MLA శ్రీ మల్లాది విష్ణువర్ధన్ గారి ప్రతిపాదనపై స్థాయీ సంఘ సభ్యులైన 1) శ్రీమతి ఉమ్మడి రమాదేవి, 2) శ్రీమతి కుక్కల అనిత 3) శ్రీ వియ్యపు అమర్ నాథ్ & 4) చింతల సాంబశివరావు గార్లచే ప్రవేశపెట్టబడిన అంశము:**

67/67- విజయవాడలోని CRDA ఆఫీస్, విజయవాడ ఎదురుగా ఉన్న పార్కులో శ్రీ సూపర్‌స్టార్ కృష్ణ విగ్రహాన్ని ప్రతిష్టించాలని అభ్యర్థిస్తూ విజయవాడ సూపర్‌స్టార్ ఘట్టమనేని కృష్ణ మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ అభ్యర్ధనను ఆమోదించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(కె) ననుసరించి విజయవాడ సెంట్రల్ MLA శ్రీ మల్లాది విష్ణువర్ధన్ గారి ప్రతిపాదనపై స్థాయీ సంఘ సభ్యులైన 1) శ్రీమతి ఉమ్మడి రమాదేవి, 2) శ్రీమతి కుక్కల అనిత 3) శ్రీ వియ్యపు అమర్ నాథ్ & 4) శ్రీ చింతల సాంబశివరావు గార్లచే ప్రవేశపెట్టబడిన అంశము:**

68/68- విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధి లోని 32వ డివిజన్ రామలింగేశ్వరపేట D.No.20-6-58/1 నందు నివాసముంటున్న శ్రీ అడవి శివ ప్రసాద్, చార్టెడ్ అకౌంటెంట్ గారు రామలింగేశ్వర పేట 2వ లైను ఎడమ వైపునకు “అడవి వారి వీధి” గా నామకరణము చేయాలని కోరినారు. తన కుటుంబంలో స్వర్గీయ అడవి బాపి రాజు, అడవి వెంకట గంగాధర శర్మ వంటి వారితో పాటు విజయవాడ చార్టెడ్ అకౌంట్ సొసైటీకి ఛైర్మన్ గా 6 సంవత్సరాలు పైబడి సేవలందిస్తున్న శివ ప్రసాద్ గత 1978 నుండి 2వ లైన్‌లో నివసిస్తున్నారు.

కావున సదరు అంశమును ఆమోదించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(కె) ననుసరించి విజయవాడ సెంట్రల్ MLA శ్రీ మల్లాది విష్ణువర్ధన్ గారి ప్రతిపాదనపై స్థాయీ సంఘ సభ్యులైన 1) శ్రీమతి ఉమ్మడి రమాదేవి, 2) శ్రీమతి కుక్కల అనిత 3) శ్రీ వియ్యపు అమర్ నాథ్ & 4) శ్రీ చింతల సాంబశివరావు గార్లచే ప్రవేశపెట్టబడిన అంశము:**

69/69- మహిళలచే 105 దేశాల్లో నిర్వహించబడే ఇంటర్నేషనల్ సర్వీస్ ఆర్గనైజేషన్, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ విజయవాడ, ప్రెసిడెంట్ శ్రీమతి జి.కిరణ్మయి గారు, ఒక వే బోర్డును ఏర్పాటు చేయడానికి అభ్యర్థించారు.

ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ విజయవాడ 07-04-1968న ఏర్పాటై సంస్థ ద్వారా నిరుపేదలకు ఆదర్శప్రాయమైన సేవలందిస్తూ, 100 సంవత్సరాల సేవను స్మరించుకునేందుకు వీలుగా ప్రెసిడెంట్ మరియు కో-ఆర్డినేటర్లు బందర్ రోడ్డు పాత బస్టాండ్ ఎదురుగా, డా. కె.ఎల్.రావు విగ్రహం వెనుక వైపు విజయవాడ వే బోర్డు ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కోరినారు.

కావున సదరు అంశమును ఆమోదించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశము**

***

70/70- గౌరవనీయులైన శ్రీ వెలంపల్లి శ్రీనివాసరావు, విజయవాడ పశ్చిమ నియోజక వర్గ శాసనసభ్యులు గారు తమ లేఖ నెం.433/VLA(VJA-West)/2023, తేది.26-4-2023 నందు శ్రీ దుర్వేసుల హుస్సేన్ అను వారు విజయవాడ పశ్చిమ నియోజక వర్గములో 45వ డివిజన్ లోని మస్జిద్ వీధి నందు చాలా సంవత్సరముల నుండి నివసించుచున్నారనియు, వారు ఈ డివిజన్ లో ప్రముఖ నాయకులు, ఆ ప్రాంతంలో అనేక సామాజిక సేవా కార్యక్రమములు నిర్వహించినారనియు మరియు ఆ ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేశారనియు తెలియచేయుచూ వారు చేసిన అభివృద్ధికి గుర్తుగా రామరాజ్య నగర్ లోని కరెంటు ఆఫీస్ దగ్గర గల మస్జిద్ వీధినకు 'దుర్వేసుల హుస్సేన్' వీధి గా నామకరణము చేయవలెనని కోరియున్నారు.

ఇందు నిమిత్తమై భూమిపై తనిఖీ చేయగా 45వ డివిజన్ రామరాజ్య నగర్ లోని కరెంటు ఆఫీస్ దగ్గర గల మస్జిద్ వీధిగా పిలువబడుచున్న వీధిలో గల డోర్ నెం.3-1-291/4 నుండి 3-1-291/9బి వరకు గల వీధికి ప్రస్తుతము వీధి పేరు ఏమియూ లేనందున సదరు వీధికి "దుర్వేసుల హుస్సేన్" వీధిగా నామకరణము చేయుటకు ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ కార్పోరేషన్స్ చట్టము 1955 నందలి సెక్షన్ 418 ప్రకారము వీధికి నామకరణమును చేయుటకు గౌరవ కౌన్సిల్ వారి తీర్మానము పొందవలసి యున్నందున సదరు వీధికి "దుర్వేసుల హుస్సేన్" వీధిగా నామకరణము చేయు విషయములో తగు నిర్ణయము చేయవలసినదిగా కోరుచూ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీస్ సూచనను చదవడమైనది.

(Rc.G4-124125/2023)

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(కె) ననుసరించి 33వ వార్డు మెంబరు శ్రీ వల్లూరి ఎస్.డి.ఎస్.సత్యనారాయణ మూర్తి గారి ప్రతిపాదనపై స్థాయీ సంఘ సభ్యులైన 1) శ్రీమతి ఉమ్మడి రమాదేవి, 2) శ్రీమతి కుక్కల అనిత 3) శ్రీమతి బలసాని మణిమ్మ & 4) శ్రీ చింతల సాంబశివరావు గార్లచే ప్రవేశపెట్టబడిన అంశము:**

71/71- సత్యనారాయణపురం గాంధీనగర్ శారదా కాలేజీ మధ్యలో వున్న BRTS రోడ్డు నాలుగు రోడ్ల కూడలికి స్థానిక ప్రజలందరి కోరిక మేరకు అనేక మంది హిందూ భక్తుల ఆత్మ గౌరవానికి ప్రతీక అయినటువంటి "శ్రీ జగద్గురు ఆది శంకరా సర్కిల్" గా పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

**ది.27-04-2023 గురువారం ఉదయం గం.10-30 ని.లకు జరిగిన**

**విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములు**

**సభ్యుల హాజరు**

| | | | |
|---|---|---|---|
| 1) | **శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి,**<br>మేయరు మరియు సభాధ్యక్షులు. | 31) | శ్రీమతి బండి శివశక్తి నాగేంద్ర పుణ్యశీల |
| 2) | **శ్రీమతి అవుతు శ్రీశైలజ,**<br>డిప్యూటీ మేయరు. | 32) | శ్రీమతి బలసాని మణిమ్మ |
| 3) | **శ్రీమతి బెల్లం దుర్గ,**<br>డిప్యూటీ మేయరు. | 33) | శ్రీ బాలి గోవిందు |
| 4) | శ్రీమతి ఉద్దంటి సునీత | 34) | శ్రీమతి షేక్ రెహమతున్నీసా |
| 5) | శ్రీమతి అంబడిపూడి నిర్మలకుమారి | 35) | శ్రీ గుడివాడ నరేంద్ర రాఘవ |
| 6) | కుమారి భీమిశెట్టి ప్రవల్లిక | 36) | శ్రీ యరడ్ల ఆంజనేయ రెడ్డి |
| 7) | శ్రీ జాస్తి సాంబశివ రావు | 37) | శ్రీ ఎమ్ డి. ఇర్ఫాన్ |
| 8) | శ్రీ కలపాల అంబేద్కర్ | 38) | శ్రీమతి పడిగపాటి చైతన్యా రెడ్డి |
| 9) | శ్రీ వియ్యపు అమర్ నాథ్ | 39) | శ్రీ బాపటి కోటిరెడ్డి |
| 10) | శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి | 40) | శ్రీమతి మైలవరపు రత్నకుమారి |
| 11) | శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ | 41) | కుమారి మైలవరపు మాధురీ లావణ్య |
| 12) | శ్రీమతి దేవినేని అపర్ణ | 42) | శ్రీ బుల్లా విజయకుమార్ |
| 13) | శ్రీమతి కేశినేని శ్వేతా చౌదరి | 43) | శ్రీ బోయి సత్యబాబు |
| 14) | శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్ | 44) | శ్రీ మరుపిళ్ళ రాజేష్ |
| 15) | శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్ | 45) | శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు |
| 16) | శ్రీ చింతల సాంబశివ రావు | 46) | శ్రీ మహదేవు అప్పాజీరావు |
| 17) | శ్రీ తంగిరాల రామిరెడ్డి | 47) | శ్రీ శీరంశెట్టి పూర్ణచంద్రరావు |
| 18) | శ్రీ వెంకట సత్యనారాయణ | 48) | శ్రీ యలకల చలపతిరావు |
| 19) | శ్రీమతి మహమ్మద్ రెహనా నాహిద్ | 49) | శ్రీమతి ఇసరపు దేవి |
| 20) | శ్రీ అడపా శేషగిరి | 50) | శ్రీమతి మహమ్మద్ షాహీనా సుల్తానా |
| 21) | శ్రీ తాటిపర్తి కొండారెడ్డి | 51) | శ్రీమతి ఉమ్మడి రమాదేవి |
| 22) | శ్రీ నెలిబండ్ల బాలస్వామి | 52) | శ్రీమతి అలంపూరు విజయలక్ష్మి |
| 23) | శ్రీమతి కుక్కల అనిత | 53) | శ్రీమతి మోదుగుల తిరుపతమ్మ |
| 24) | శ్రీమతి బంకా శకుంతలా దేవి | 54) | శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ |
| 25) | శ్రీమతి వల్లభనేని రాజేశ్వరి | | **కో-ఆప్టెడ్ సభ్యులు:** |
| 26) | శ్రీమతి కొండాయగుంట మల్లేశ్వరి | 1) | శ్రీ నందెపు జగదీష్ |
| 27) | శ్రీమతి వీరమాచనేని లలిత | 2) | శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ |
| 28) | శ్రీ కొంగితల లక్ష్మీపతి | 3) | శ్రీ ముసునూరు సుబ్బారావు |
| 29) | శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానా రెడ్డి | 4) | శ్రీ సయ్యద్ అలీమ్ |
| 30) | శ్రీ వల్లూరి ఎన్.డి.ఎస్. సత్యనారాయణ మూర్తి | 5) | శ్రీమతి జి.సుభాషిణి |

**ఎక్స్-అఫిషియో సభ్యులు:**

| | |
|---|---|
| 1) | శ్రీ మల్లాది విష్ణువర్ధన్, విజయవాడ మధ్య నియోజక వర్గపు శాసన సభ్యులు. |
| 2) | శ్రీ వెలంపల్లి శ్రీనివాసరావు, విజయవాడ పశ్చిమ నియోజక వర్గపు శాసన సభ్యులు. |

**సభకు గౌరవ మేయరు శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి గారు అధ్యక్షత వహించినారు.**

| | |
|---|---|
| 1/1 | ధృవపరచడమైనది. |
| 2/2 | ప్రశ్నలు - జవాబులు. |
| 3/3 | ఆఫీసు వారి సూచన ఆమోదించడమైనది. |
| 4/4 | ఆఫీసు వారి సూచన ఆమోదించడమైనది. |
| 5/5 | ఆఫీసు వారి సూచన ఆమోదించడమైనది. |
| 6/6 | ర్యాటిఫై చేయడమైనది. |
| 7/7 | ర్యాటిఫై చేయడమైనది. |
| 8/8 | ర్యాటిఫై చేయడమైనది. |
| 9/9 | ర్యాటిఫై చేయడమైనది. |
| 10/10 | ఆఫీసు వారి సూచన ఆమోదించడమైనది. |
| 11/11 | అంచనాలు మంజూరు చేయడమైనది. |
| 12/12 | ర్యాటిఫై చేయడమైనది. |
| 13/13 | ఆఫీసు వారి సూచన ఆమోదించడమైనది. |
| 14/14 | ర్యాటిఫై చేయడమైనది.<br>**పై అంశము నందు శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబర్ & సి.పి.ఐ. (యం.) ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది విధముగా "డిసెంట్ నోటు"ను రికార్డు చేయవలసినదిగా కోరియున్నారు :** "విద్యాధరపురం లేబర్ కాలనీ లో సర్వే నెం.23/2 – 4 సెంట్లను, సర్వే నెం.27/1 – 07 సెంట్లను మరియు సర్వే నెం.27/3 – 99 సెంట్లు గా మొత్తం స్థలం ఎకర 1.10 సెంట్లు లేబర్ డిపార్టుమెంటు వారి స్థలమును విజయవాడ పశ్చిమ అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జూనియర్ అండ్ డిగ్రీ కాలేజీలు ఏర్పాటువంటి ప్రజోపయోగ అవసరాల కొరకు సదరు పైన పేర్కొన్న సర్వే నెంబర్ల నందలి ఎకర 1.10 సెంట్ల స్థలమును విజయవాడ నగరపాలక సంస్థ ద్వారా కేటాయించుచూ తీర్మానించడమైనది.<br>రికార్డు చేయటమైనది.<br><br>పై అంశముపై జరిగిన చర్చా సమయములో అధ్యక్షుల వారైన గౌరవ మేయర్ గారు అనేకమార్లు సభా కార్యక్రమాలకు అంతరాయము కలిగించవద్దని, సభా మర్యాదలను అతిక్రమించి ప్రవర్తించవద్దని అనేకసార్లు సభ్యులకు విజ్ఞప్తి చేసినప్పటికీ, సభా కార్యక్రమాలకు అంతరాయము కలిగించుచున్నందున, సి.పి.ఐ.(యం.) ఫ్లోర్ లీడర్ - శ్రీ బోయి సత్యబాబు గారిని; టి.డి.పి. ఫ్లోర్ లీడర్ - శ్రీ నెలిబండ్ల బాలస్వామి గారులను సభాధ్యక్షులైన గౌ. మేయర్ గారు సభ నుండి సస్పెండ్ చేసినారు. అందుకు నిరసనగా మిగిలిన టి.డి.పి. సభ్యులు సభ నుండి వాకౌట్ చేసినారు. |
| 15/15 | ర్యాటిఫై చేయడమైనది. |

| | |
|---|---|
| 16/16 | నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి రూ.2 కోట్లు మంజూరు చేయబడి, M/s. KPR Constructions వారు పనులు చేయుచున్నారని తెలియజేస్తూ తీర్మానించడమైనది. |
| 17/17 | సదరు ప్రాంతములో కూరగాయల మార్కెట్ గా టెండర్స్ పిలువగా ఎవరూ ముందుకు వచ్చియుండలేదు. 2000వ సంవత్సరములో షాపింగ్ కాంప్లెక్స్ గా టెండర్ పిలవడమైనది. ప్రజా అవసరాలు దృష్టిలో ఉంచుకొని కార్పొరేటర్ గారి యొక్క అభిప్రాయమును పరిగణన లోనికి తీసుకొని కూరగాయల మార్కెట్ నిమిత్తము అనువైన స్థలమును సూచించి అధికారులు తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 18/18 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 19/19 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 20/20 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 21/21 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 22/22 | ఈ అంశము ఎ.పి. స్టేట్ వక్ఫ్ బోర్డుకు సంబంధించిన అంశమని తెలియజేయుచూ తీర్మానించడమైనది. |
| 23/23 | టిడ్కో గృహ సముదాయముల వద్ద కొన్ని బ్లాకులలో మిగిలియున్న చిన్న చిన్న పనులు జరుగుచున్నాయనియు మరియు రోడ్లు, వాటర్, కరెంటు పనులు జరుగుచున్నవి. పూర్తయిన వెంటనే లబ్దిదారులకు కేటాయింపులు జరుగునని తెలియజేయుచూ తీర్మానించడమైనది. |
| 24/24 | ఆఫీసు వారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 25/25 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 26/26 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 27/27 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 28/28 | పాడైపోయిన, పాతపడిన ఫ్లోరింగ్ బోర్డుల తొలగింపులు జరిగినవి. కొత్త ఫ్లోరింగ్ బోర్డుల బిగింపు పనులు మొదలుపెట్టడం జరుగుతున్నదని తెలియజేయుచూ తీర్మానించడమైనది. |
| 29/29 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 30/30 | ప్రతిపాదన ఆమోదించుచూ, అధికారులు రైల్వే వారితో సంప్రదింపులు జరుపవలసినదిగా తీర్మానించడమైనది. |
| 31/31 | హెల్త్ అసిస్టెంట్లు మరియు శానిటరీ మేస్త్రి పోస్టులు భర్తీ చేయుటకు అధికారులు తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 32/32 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 33/33 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 34/34 | కొండ ప్రాంతములలో మరియు వివిధ డివిజనులలో బోరింగ్ పంపుల రిపేర్లు, పైప్ లైన్ లీకేజి మొదలగు పనులు చేయుటకు రూ.181.49 లక్షలు ఆమోదించియున్నారని తెలియజేయుచూ తీర్మానించడమైనది. |

| | |
|---|---|
| 35/35 | ప్రజా అవసరములు దృష్టిలో ఉంచుకొని రైల్వే అధికారులతో సంప్రదింపులు జరుపవలసినదిగా తీర్మానించడమైనది. |
| 36/36 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 37/37 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 38/38 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 39/39 | రూ.10 లక్షలతో అంచనాలు తయారు చేసి టెండర్లు పిలవడమైనదని తెలియజేయుచూ తీర్మానించడమైనది. |
| 40/40 | రూ.7.50 కోట్లతో అంచనాలు తయారు చేసి టెండర్లు పిలవడమైనదని తెలియజేయుచూ తీర్మానించడమైనది. |
| 41/41 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 42/42 | స్టేడియం కాంప్లెక్స్ వద్ద గల డ్వాక్రా భవనం పై భాగమున ఫంక్షన్ హాల్ నిర్మించుటకు ఇంజనీరింగ్ సెక్షన్ వారి అభిప్రాయము ప్రకారము తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 43/43 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 44/44 | ప్రతిపాదన ఆమోదించుచూ అధికారులు ఏండోమెంట్స్ డిపార్టుమెంటు వారితో సంప్రదింపులు జరుపవలసినదిగా తీర్మానించడమైనది. |
| 45/45 | ప్రతిపాదన తిరస్కరించడమైనది. |
| 46/46 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 47/47 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 48/48 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 49/49 | ఆఫీసు వారి సూచన ఆమోదించడమైనది. |
| 50/50 | ఆఫీసు వారి సూచన ఆమోదించడమైనది. |
| 51/51 | ర్యాటిఫై చేయడమైనది. |
| 52/52 | ర్యాటిఫై చేయడమైనది. |
| 53/53 | ర్యాటిఫై చేయడమైనది. |
| 54/54 | ఆఫీసు వారి సూచన ఆమోదించడమైనది. |
| 55/55 | ఆఫీసు వారి సూచన ఆమోదించడమైనది. |
| 56/56 | ఆఫీసు వారి సూచన ఆమోదించడమైనది. |
| 57/57 | ఆఫీసు వారి సూచన ఆమోదించడమైనది. |
| 58/58 | ఆఫీసు వారి సూచన ఆమోదించడమైనది. |
| 59/59 | ఆఫీసు వారి సూచన ఆమోదించడమైనది. |
| 60/60 | ఆఫీసు వారి సూచన ఆమోదించడమైనది. |
| 61/61 | ఆఫీసు వారి సూచన ఆమోదించడమైనది. |
| 62/62 | ఆఫీసు వారి సూచన ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 63/63 | నగర ప్రజలందరూ UGD కొత్త కనెక్షన్ తీసుకొనుటకు నగరపాలక సంస్థకు చెల్లించవలసిన ఛార్జీలను వాయిదాల పద్ధతిలో (నెలవారీ చెల్లింపులతో) 3 సం.ల పాటు చెల్లించుటకు అవకాశము కల్పించుచూ ఇందుకు సంబంధించి విస్తృత ప్రచారము చేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 64/64 | ఆఫీసు వారి సూచన ఆమోదించడమైనది. |
| 65/65 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 66/66 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 67/67 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 68/68 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 69/69 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 70/70 | ఆఫీసు వారి సూచన ఆమోదించుచూ డోర్ నెం.16-13-92/11 నుండి 76-13-13/A మరియు డోర్ నెం.3-1-291/4 నుండి 76-16-49 వరకు – గల సదరు వీధికి "హాజీ దుర్వేసుల హుస్సేన్ వీధి" గా నామకరణము చేయుటకు తీర్మానించడమైనది. |
| 71/71 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |

గౌరవ మేయరు గారి ప్రకటనతో మధ్యాహ్నం గం.04-00 లకు సమావేశము ముగిసినది.

సం./- రాయన భాగ్యలక్ష్మి,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.